PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 258 | విజయవాడ, సోమవారం 21 ఏప్రిల్ 2025 | 6 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Monday 21 April 2025 | Rs

మేధస్సును కదిలించేది

'శ్రమ కావ్యం'

- ప్రముఖ సినీ గేయ రచయిత, కవి సుద్దాల అశోక్ తేజ

3

డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల

- ప్రారంభమైన దరఖాస్తుల ప్రక్రియ
- తొలిసారి ఎస్‌సి వర్గీకరణ అమలు
- మే 15 వతేది వరకు అర్హులైన వారికి అవకాశం
- 44 ఏళ్ల సాధారణ వయో పరిమితి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎట్టకేలకు మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదలైంది. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి విజయ్ రామరాజు ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేశారు. దీంతో దరఖాస్తులు, ఫీజు చెల్లింపు ప్రక్రియ కూడా ప్రారంభమైంది. ఈ నోటిఫికేషన్ ద్వారా రాష్ట్రంలో మొదటిసారిగా ఎస్‌సి వర్గీకరణను ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చింది. వర్టికల్ రిజర్వేషన్ పద్ధతిలో ఎస్సిలను గ్రూప్-1,2,3గా విభజించి రిజర్వేషన్లు అమలు చేయనున్నట్లు నోటిఫికేషన్‌లో తెలిపారు. అదేవిధంగా 3 శాతం స్పోర్ట్స్ కోటాను కూడా అమలు చేయనున్నారు. దరఖాస్తు దారుల అర్హత వివరాలు, రిజర్వేషన్ అమలు, పరీక్ష విధానం, సిలబస్ వంటి అంశాలను పాఠశాల విద్యాశాఖ https://cse.ap.gov.in,https://apdsc.apcfss.in వెబ్‌సైట్‌లలో పొందుపరిచింది. ఈ పోస్టులకు మే 15వ తేది వరకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. మొత్తం 16,347 పోస్టుల్లో ప్రభుత్వ, జిల్లా, మండల, మున్సిపల్ పరిషత్ పాఠశాలల్లో 13,192 పోస్టులు ఉన్నాయి. జిల్లాల వారీగా వీటి వివరాలను శనివారమే పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిన విషయం తెలిసిందే. గిరిజన సంక్షేమ ఆశ్రమం పాఠశాలల్లో 881 పోస్టులు, జువనైల్ వెల్ఫేర్‌లో 15, వికలాంగ పాఠశాలల్లో 31 పోస్టులు చొప్పున భర్తీ చేయనున్నారు. ఏపి రెసిడెన్షియల్, ఏపి మోడల్ స్కూల్, ఏపి సోషల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, గిరిజన గురుకులాల విద్యాసంస్థల్లో 2,228 పోస్టులను భర్తీ చేయనుంది. ఉపాధ్యాయ నియామక పరీక్ష(టిఆర్‌టి) పరీక్షలను రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు ఆన్‌లైన్‌లో కంప్యూటర్ ద్వారా నిర్వహించనుంది. జూన్ 6వ తేది ప్రారంభమై జులై 7వ తేదితో ముగుస్తాయి. 18 ఏళ్లు నుంచి 44 ఏళ్ల వరకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. ఎస్సి, ఎస్టి, బిసి, ఇడబ్ల్యుఎస్ అభ్యర్థుల వయోపరిమితి 49 ఏళ్ల వరకు, వికలాంగ అభ్యర్థులకు 54 వరకు అవకాశం ఉంది. జనరల్ అభ్యర్థులతో పాటు ఎస్సి, బిసి మిగతా 5లో

ముఖ్యమైన తేదీలు

ఏప్రిల్ 20- మే 15 : ఆన్‌లైన్ ద్వారా ఫీజుల చెల్లింపు, దరఖాస్తుల స్వీకరణ

మే 20 నుండి : నమూనా పరీక్షలు

మే 30 నుండి : హాల్‌టికెట్ల డౌన్‌లోడ్

జూన్ 6 నుండి జులై 6 వరకు : పరీక్షలు

ఇవి కీలకం

- అన్ని పరీక్షలు పూర్తయిన రెండవ రోజున ప్రాథమిక కీని విడుదల చేస్తారు
- ఆ తరువాత ఏడు రోజుల పాటు అభ్యంతరాల స్వీకరణ
- అభ్యంతరాల గడువు ముగిసిన ఏడు రోజుల తరువాత తుది 'కీ' విడుదల
- ఆ తరువాత వారం రోజులకు మెరిట్ జాబితా ప్రకటన

కోల్‌కతాలో నిర్వహించిన బ్రిగేడ్ ర్యాలీలో అశేష జనవాహిని (ఇన్‌సెట్‌లో అభివాదం చేస్తున్న మహ్మద్ సలీం)

ఎర్రజెండాను ఎవరూ ఆపలేరు

కూచ్‌బిహార్ నుండి కాకద్వీప్ వరకు ఎగురుతుంది

కోల్‌కతా పీపుల్స్ బ్రిగేడ్‌లో మహమ్మద్ సలీం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఎర్రజెండాను ఆపడం ఎవరితరం కాదని సిపిఎం పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సలీం స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్‌లోని కూచ్ బిహార్ నుండి కాకద్వీప్ వరకు ఎర్ర జెండా ఎగురుతోందన్నారు. "ఐక్యత సాధించడం ద్వారా ఎర్ర జెండా పోరాటాన్ని బలోపేతం చేయండి. బెంగాల్ ప్రజలను రక్షించడానికి ఎర్ర జెండా ఇప్పుడు ఏకైక మార్గం. మత విభజన కుట్రను భగ్నం చేస్తూ, దోపిడీ రాజకీయాలకు వ్యతిరేకంగా పేదలందరూ ఐక్యంగా ఉండాలి" అని సలీం పిలుపునిచ్చారు. మమతా బెనర్జీకి ఎదురుదెబ్బ తగలడం తథ్యమని పేర్కొన్నారు. ఆదివారం కోల్‌కతాలో సిఐటియు, ఆల్ ఇండియా కిసాన్ సభ, వ్యవసాయ కార్మిక సంఘం, పశ్చిమ బెంగాల్ స్లమ్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పీపుల్స్ బ్రిగేడ్ ర్యాలీ నిర్వహించారు. బెంగాల్ నలుమూల నుంచి లక్షలాది మంది కోల్‌కతాకు చేరుకుని కదంతొక్కారు. మమతా బెనర్జీ ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు సృష్టించినా కార్యకర్తలు ర్యాలీని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా ఇటీవల ముర్షిదాబాద్ హింసలో మరణించిన హరగోవింద్ దాస్, చందన్ దాస్, ఇజాజ్ షేక్ కుటుంబాలకు బ్రిగేడ్ ర్యాలీ నుండి ఆర్థిక సహాయం సేకరించింది. వలంటీర్లు ర్యాలీకి హాజరైన ప్రజల వద్దకు వెళ్లి నిధి సేకరించారు. ప్రజలు తమకు తోచిన సహాయం చేశారు. అలాగే సభ ప్రారంభానికి ముందు గిరిజన నృత్యాలు, విప్లవ గీతాలు సభికులను అలరించి, ఆలోచింప చేశాయి.

ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్‌జి కర్ ఆసుపత్రిలో జరిగిన మిగతా 5లో

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

టిడిపి ప్రధాన కార్యాలయంలో కేక్ కట్ చేసి పరస్పరం తినిపించుకుంటున్న అచ్చెన్నాయుడు, పల్లా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు టిడిపి కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఆయన 75వ పుట్టినరోజు సందర్భంగా గౌడ, ఆర్యవైశ్య ఛైర్మన్లు వీరంకి గురుమూర్తి, డూండి రాకేష్ ఆధ్వర్యాన 75 కేజీల భారీ కేక్‌ను నేతలు ఆదివారం కట్ చేశారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, టిడి జనార్ధన్, మంత్రి అచ్చెన్నాయుడు తదితరులు పాల్గొని ప్రసంగించారు. సామాన్య రైతు కుటుంబంలో పుట్టి ఎన్నో వేల కుటుంబాల్లో వెలుగులు నింపిన చంద్రబాబు జీవితం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. ఆయన ఆశయ సాధనకు అందరం కలిసి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీలు పి అశోక్‌బాబు, వివివి చౌదరి, ఎఎస్ రామకృష్ణ, నన్నపనేని రాజకుమారి, టిడిపి నాలెడ్జ్ సెంటర్ ఛైర్మన్ గురజాల మాల్యాద్రి, కార్పొరేషన్ ఛైర్మన్లు, పట్టాభిరామ్, హాజీ హసన్ భాషా తదితరులు పాల్గొన్నారు. పొలిట్ బ్యూరో సభ్యులు టిడి జనార్ధన్ రూపొందించిన 'మన చంద్రన్న బుక్'ను, నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ చంద్రబాబుపై రాసిన పాటను నేతలు అనంతరం ఆవిష్కరించారు.

ధన్యవాదాలు తెలిపిన చంద్రబాబు

తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, ప్రముఖులకు సిఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు చూపిన అభిమానం, ఆప్యాయతతో మనసు ఉప్పొంగిందని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలుగుజాతి అభ్యున్నతికి పునరంకితమవుతానని ప్రకటించారు. ప్రపంచంలోనే శక్తిమంతంగా తెలుగుజాతి ఉండాలన్నది తన అభిమతమని పేర్కొన్నారు. 75 ఏళ్ల తన జీవన ప్రయాణంలో, 47 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఎల్లప్పుడూ తోడూనీడగా ఉండి తనను ముందుకు నడిపించిన ప్రతి ఒక్కరికీ ధనవాదాలు తెలిపారు. ప్రజాసేవ చేసేందుకు నాలుగోసారి ముఖ్యమంత్రిగా అవకాశమిచ్చిన తెలుగు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని, ఇది ఎవరికీ దక్కని అరుదైన గౌరవం, అపురూప అవకాశమని పేర్కొన్నారు.

వేడుకల్లో విషాదం

- గుండెపోటుతో టిడిపి యువ నేత మృతి

3

ఇంటిని కూలగొడుతున్న ప్రొక్లయినర్

మళ్లీ బుల్డోజర్లు..!

- పాలకోడేరులో పేదల ఇళ్లు కూల్చివేత
- భారీగా మోహరించిన పోలీసులు

2

ఆన్‌లైన్ బెట్టింగ్‌కు యువకుడు బలి

ప్రజాశక్తి- పరిగి (శ్రీసత్యసాయిజిల్లా)

ఆన్‌లైన్ బెట్టింగ్‌కు యువకుడు బలయ్యాడు. రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాద ఘటన శ్రీ సత్యసాయి జిల్లాలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... పరిగి మండలం పైడేటి గ్రామానికి చెందిన జయచంద్ర (24) డిగ్రీ పూర్తి చేశాడు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు బానిసైన ఆయన తాను చేస్తున్న పాల వ్యాపారం, ఇటుక బట్టి నిర్వహణ ద్వారా వస్తున్న డబ్బులను సైతం బెట్టింగ్ కాసి నష్టపోయాడు. దాదాపు రూ.1.50 లక్షల అప్పులు కూడా చేశాడు. ఈ విషయం తెలిసిన జయచంద్ర తండ్రి ఆదినారాయణ అప్పులను తాను తీర్చేస్తానని, ఇకపై బెట్టింగ్‌ల జోలికి వెళ్లవద్దని, బెంగళూరులో ఉద్యోగం చేసుకోవాలని చెప్పారు. బెంగళూరుకు వెళు న్నట్టు జయచంద్ర చెప్పి ఈ నెల 17న ఇంటి నుంచి బయలుదేరాడు. శనివారం రాత్రి హిందూపురం గుడ్డం సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. జయచంద్ర తన టీ షర్ట్‌పై 'ఆన్‌లైన్ బెట్టింగ్ జోలికి వెళ్లకండి.. జీవితం నాశనం చేసుకోకండి' అంటూ పెన్నుతో రాసుకున్నట్టు పోలీసులు తెలిపారు.

బిజెపి ఎంపి దుబేపై

కోర్టు ధిక్కార చర్యలు

- అటార్నీ జనరల్‌కు 'సుప్రీం' న్యాయవాది విజ్ఞప్తి

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు గౌరవాన్ని దారుణంగా కించపర్చే విధంగా తీవ్రమైన వ్యాఖ్యలు చేసిన బిజెపి ఎంపి నిషికాంత్ దుబేపై కోర్టు ధిక్కార చర్యలు ప్రారంభించడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ న్యాయవాది అనాస్ తన్వీర్ అటార్నీ జనరల్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా పిటిషనర్ల తరుపున వాదనలు వినిపిస్తున్న న్యాయవాది తన్వీర్ అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణికి లేఖ రాసారు. ఎంపి దుబే వ్యాఖ్యలు 'తీవ్ర అవమానకరం, ప్రమాదకరంగా రెచ్చగొట్టేవి'గా ఉన్నాయని లేఖలో పేర్కొన్నారు. 'కోర్టు ధిక్కార చర్యలు చట్టం 1971లో సెక్షన్ 15(1)(బి), సుప్రీంకోర్టు కోర్టు ధిక్కార చర్యలను నియంత్రించే చట్టం 1975 రూల్ 3 (సి) ప్రకారం నేను ఈ లేఖ రాస్తున్నాను. జార్ఖండ్‌లోని గొడ్డా లోక్‌సభ నియోజకవర్గం ఎంపి నిషికాంత్ దుబే బహిరంగంగా చేసి వ్యాఖ్యలు దేశ సుప్రీంకోర్టుకు తీవ్ర అపకీర్తి, తప్పుదారి పట్టించేవిగా ఉన్నాయి. అలాగే సుప్రీంకోర్టు గౌరవాన్ని, అధికారాన్ని తగ్గించే లక్ష్యంతో ఉన్నాయి' అని లేఖలో తన్వీర్ విమర్శించారు. బిల్లుల విషయంలో రాష్ట్రపతికి మార్గదర్శకత్వం చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై దుబే తీవ్ర స్థాయిలో ఇటీవల వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు చట్టాలను చేయవల్సి వస్తే పార్లమెంట్‌ను, రాష్ట్ర అసెంబ్లీలను మూసివేయండని దుబే ప్రకటన చేశారు. అలాగే దేశంలో 'అంతర్యుద్ధాలు'కు భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా బాధ్యుడని కూడా దుబే విమర్శించారు.

ఉపముఖ్యమంత్రి ఇలాకాలో

సాంఘిక బహిష్కరణ

దళితులకు నిత్యావసర సరుకులు విక్రయించకుండా వివక్ష

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి, పిఠాపురం

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నియోజకవర్గమైన కాకినాడ జిల్లా పిఠాపురం మండలం మల్లం గ్రామంలో దళితులను పెత్తందారులు సాంఘిక బహిష్కరణ చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... దళితులను పనులకు పిలవొద్దని, హోటళ్లలో టిఫిన్, టీ, పాల కేంద్రాల్లో పాలు, కిరాణా దుకాణాల్లో నిత్యావసరం సరుకులు విక్రయించరాదని గ్రామ పెత్తందార్లు నిర్ణయించారు. గ్రామంలోని వెలిశెట్టి జల్లిబాబు ఇంటిలో ఈ నెల 16న గ్రామానికి చెందిన దళిత యవకుడు పల్లపు సురేష్ (37) వైరింగ్ పని చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సురేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ దళితులు ఈ నెల 17న గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేశారు. పోలీసులు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించారు. దళితులంతా ఐక్యంగా ఉండడం, వారి హక్కుల కోసం నిలబడడం పెత్తందారులకు కంటగింపుగా మారింది. రెండు రోజుల క్రితం గ్రామానికి చెందిన కొందరు పెత్తందార్లు సమావేశమమై దళితులను సాంఘిక బహిష్కరణ చేయాలని నిర్ణయించారు. దీంతో,

దళితులను విచారిస్తున్న ఆర్‌డిఒ, పోలీసులు

గ్రామంలో దళితులను పనులకు పిలవడం లేదు. వారికి టిఫిన్, టీ, పాలు, నిత్యావసర సరుకులు విక్రయించడం లేదు.

ఆర్‌డిఒ, పోలీసుల విచారణ

సాంఘిక బహిష్కరణపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు, సిఐ జి.శ్రీనివాస్, ఎస్‌ఐ జాన్‌బాషా ఆదివారంనాడు దళిత కాలనీలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా కాల్దరి భాస్కరరావు మాట్లాడుతూ గ్రామంలో ఐదేళ్లుగా చేపలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నానని, ఆదివారం గ్రామంలో యథావిధిగా చేపలు అమ్మేందుకు ప్రయత్నం చేయగా గ్రామానికి మిగతా 5లో

మళ్లీ బుల్డోజర్లు..!

పాలకోడేరులో పేదల ఇళ్లు కూల్చివేత

భారీగా మోహరించిన పోలీసులు

ప్రజాశక్తి- భీమవరం

ప్రజల ఐక్య ప్రతిఘటనతో శనివారం వెనక్కి తగ్గిన ప్రభుత్వం ఆదివారం మళ్లీ విరుచుకుపడింది. ప్రజలు నిద్రలో ఉన్న తెల్లవారుజాము సమయంలోనే పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండల శివారు ఎఎస్ఆర్ నగర్‌లో వారి ఇళ్లపైకి బుల్డోజర్లను నడిపించింది. ఏం జరుగుతుందో అర్థం చేసుకునేలోపే 42 ఇళ్లను కుప్పకూల్చివేసింది. ఎటువంటి ప్రత్యామ్నాయం చూపకుండానే నిరుపేదలను రోడ్డునపడేసింది. ఈ సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగం ఒక్కో ఇంటిని లక్ష్యంగా చేసుకుని వ్యూహాత్మకంగా దాడి చేసింది. అంతకుముందే, సిపిఎం నేతలను గృహనిర్బంధం చేసింది. ఒక్కో ఇంటివద్ద పది నుండి పదిహేను మంది పోలీసులను మొహరింపచేసి ప్రజలను యంత్రాంగం భయభ్రాంతులకు గురిచేసింది. ఏ ఒక్కరిని కూడా మరో ఇంటివద్దకు పోనీయ్యకుండా పోలీసులను ఇళ్లను చుట్టుముట్టారు. ఆ వెంటనే నిద్రిస్తున్న వారిని నిద్రలేపి తక్షణమే ఇళ్లనుండి బయటకు వెళ్లాలని, లేకపోతే అలాగే కూల్చివేస్తామని అధికారులు బెదిరించినట్లు బాధితులు చెబుతున్నారు. అనూహ్యంగా చోటుచేసుకున్న ఈ పరిణామంతో షాక్‌కు గురైన స్థానికులు సాయం కోసం అరిచినప్పటికీ, ప్రతి ఇంటి దగ్గర అదే స్థితి ఉండటంతో ఏ ఒక్కరు కూడా రాలేని పరిస్థితి నెలకొంది. దీంతో తీవ్ర భయాందోళనలకు గురైన స్థానిక ప్రజలు అధికారుల, పోలీసుల కాళ్లా,వేళ్లా పడ్డా ఫలితం లేదు. 'పై నుండి ఆదేశాలు' అని చెబుతూ ఇళ్లకు కరెంటు కనెక్షన్లు తొలగించారు. ప్రజలను ఇళ్ల నుండి బయటకు లాగేశారు. ఈ తోపులాటలోనే ఇళ్లనుండి తీసుకురాగలగిన సామన్లను ప్రజలు బయటకు తెచ్చుకున్నారు. దానికి కూడా వారికి పూర్తి అవకాశం ఇవ్వలేదు. పోలీసు బలగాలు ఆ ప్రాంతాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకోగా, అధికారులు ఇళ్లపైకి బుల్డోజర్లను నడిపించి నేలమట్టం చేసేశారు. శనివారం అధికారులు చేసిన ఈ ప్రయత్నాన్ని సిపిఎం అండతో స్థానిక ప్రజలు తిప్పిగొట్టిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో సిపిఎం నేతలతోనూ, నిరుపేదలతోనూ పోలీసు అధికారులు చర్చలు జరిపి జిల్లా అధికారులతో మాట్లాడుకోమని చెప్పారు. ఆ తర్వాత 144 సెక్షన్ విధించి ఎటువంటి సమయమూ ఇవ్వకుండానే ఇళ్లను కూల్చివేశారు.

మొహరించిన ప్రత్యేక పోలీసు బలగాలు

సిపిఎం నేతలు గృహనిర్బంధం

ఇళ్ల కూల్చివేతకు ముందు సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్‌ను భీమవరంలో, పాలకోడేరు మండల కార్యదర్శి శేషపు అశ్రియ్యను పెన్నాడలో తెల్లవారుజామునే పోలీసులు గృహనిర్బంధం చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జక్కంశెట్టి సత్యనారాయణ కుముదవల్లి కాల్వ గట్టు నుంచి ఎఎస్ఆర్ నగర్‌లోకి వెళ్తుండగా పోలీసులు అడ్డుకుని బలవంతంగా అదుపులోకి తీసుకొని తొలుత పాలకోడేరు పోలీస్ స్టేషన్‌కు ఆ తర్వాత భీమవరం రూరల్ స్టేషన్‌కు తరలించారు.

ఉండి నియోజకవర్గంలో పోలీస్ రాజ్యం

ఎఎస్ఆర్ నగర్‌లో పేదల ఇళ్ల తొలగింపు అన్యాయం. ఇళ్ల కూల్చివేత ఆపాలని జిల్లా అధికార యంత్రాంగంతో మాట్లాడినా ఫలితం లేకుండాపోయింది. స్థానిక ఎంఎల్‌ఎ ప్రోద్బలంతోనే అధికార యంత్రాంగం పేదల ఇళ్లను దౌర్జన్యంగా కూల్చివేసింది. పేదల ఇళ్ల వెనుక ఉన్న భూస్వాముల భూములకు మరింత మేలు చేకూర్చేందుకే పేదలను ఎంఎల్‌ఎ రోడ్డున పడేశారు. ఆకివీడు నుండి పాలకోడేరు వరకు కొన్ని వందల పేదల ఇళ్లను దుర్మార్గంగా తొలగిస్తున్నా సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్ స్పందించకపోవడం బాధాకరం. పేదలపై దాడులను, సిపిఎం నాయకులపై గృహనిర్బంధాలను ఆపాలి. పేదలకు ప్రత్యామ్నాయ ఇళ్ల స్థలాలు చూపి, ఇళ్లు నిర్మించి ఇవ్వాలి.

- జెఎన్‌వి.గోపాలన్, సిపిఎం జిల్లా కార్యదర్శి

'ఉక్కు' భూములు కొట్టేసేందుకు కుట్ర

- స్టీల్‌ప్లాంట్ ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయీస్ అసోసియేషన్

ప్రజాశక్తి- ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు ఉన్న రూ.కోట్ల విలువైన భూములను కారుచౌకగా కొట్టేసి, ప్లాంట్‌ను ప్రయివేటుపరం చేసే కుట్రలు నానాటికీ తీవ్రమవుతున్నాయని స్టీల్‌ప్లాంట్ ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు బొండా తౌడన్న, నాయకులు మల్లయ్య, సత్యనారాయణ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారానికి 1529వ రోజుకు చేరాయి. దీక్షల్లో కూర్చున్న వారినుద్దేశించి నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ సర్కారు ప్రభుత్వ రంగ సంస్థలపై దాడులు చేస్తోందన్నారు. వాటిని నష్టాలపాలు చేసే విధానాలను అవలంబిస్తోందని తెలిపారు. రాజ్యాంగాన్ని, కార్మిక చట్టాలను మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండి వాటిని తిప్పికొట్టాలని కోరారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించి, పూర్తి ఉత్పత్తి సామర్థ్యంతో నడపాలని డిమాండ్ చేశారు.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ IDFC FIRST Bank

(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) సిఐఎన్ : L65110TN2014PLC097792

నమోదిత కార్యాలయం: కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హ్యారింగ్టన్ రోడ్, చెట్‌పట్, చెన్నై-600031. టెలి: +91 44 4564 4000 ఫ్యాక్స్: +91 44 4564 4022.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

ఏదైతే, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) నుంచి దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు దిగువ తెలియపరిచిన సెక్యూర్డ్ లోన్స్‌ను తీసుకొని ఉన్నారు. రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతలు వారు వారి యొక్క ఆస్తులను తనఖా పెట్టి లోన్‌ను తీసుకున్నారు. వారు వారి యొక్క లోన్ అగ్రిమెంట ప్రకారం ఉన్న నియమాలు మరియు నిబంధనలు పాటించడంలో విఫలమైనారు మరియు వారి యొక్క లోన్‌ను ఆర్‌బిఐ గైడ్ లైన్స్ ప్రకారం ఎన్‌పిఏ లుగా వర్గీకరించబడినాయి. వారు సదరు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) బ్యాంకు వారికి బకాయి ఉన్న మొత్తంను నోటీసులో జారీ చేయబడిన విధంగా దిగువ టేబుల్‌లో వివరింపబడ్డాయి మరియు బకాయిల మీద తదుపరి వడ్డీ కూడా ఉంటుంది మరియు అదే కాంట్రాక్టువల్ రేటు ప్రకారం తెలిపిన తేదీలలో ఆమోదించబడతాయి.

క్ర సం	లోను అకౌంట్ నెం	లోను రకం	రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల పేరు	సెక్షన్ 13(2) నోటీసు తేది	సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1	114930082	హోమ్ లోన్	1. గుడవల్లి రమేష్, 2. గుడవల్లి వీరమ్మ	29.03.2025	INR 6,97,172.07/-

ఆస్తి చిరునామా : కృష్ణాజిల్లా, కవుతరం సబ్ రిజిస్ట్రీ, గుడ్లవల్లూరు మండలం, దోకిపర్రు గ్రామం, ఆర్.ఎస్.నం. 443/1 లో ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ డో.నం. 5-105-1, సైట్ పరిధి 154 చ.గ.లు. తో ఆర్‌సిసి భవనం ఇల్లు మరియు **హద్దులు : తూర్పు :** గుడవల్లి రమేష్ సైట్, **పడమర :** గుడవల్లి రాజు సైట్, **ఉత్తరం :** బజారు, **దక్షిణం :** పెదపూడి కోటేశ్వరరావు సైట్.

మీకు తెలియజేయవలసినది ఏమనగా ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) కు బకాయిలను చెల్లించవలసిందిగా మరియు టేబుల్ లో చూపించిన దాని ప్రకారం కాంట్రాక్టువల్ రేటు ప్రకారం దాని యొక్క తేదీలతో పాటుగా ఇతర ఖర్చులు, చార్జీలు మరియు ఇతరమైనవి ఈ నోటీసు ప్రచురించిన 60 రోజులలోగా చెల్లించవలెను., ఒకవేళ మీరు గనుక చెల్లించడంలో విఫలమైతే, దిగువసంతకాదారు SARFAESI చట్టం యొక్క సెక్షన్ 14 మరియు సెక్షన్ 13(4) ప్రకారం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) బ్యాంకు వారు వారి యొక్క ప్రక్రియ మొదలుపెడతారు. కనుక మీరు సెక్షన్ 13(13) ప్రకారం మీరు మీ యొక్క సెక్యూర్డ్ ఆస్తులను అమ్మడం/లీసు కు ఇవ్వడం గానీ లేదా ఇతర పనులు చేయడానికి మీకు అనుమతి లేదు.

సం/- అధీకృత అధికారి, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది)

తేది : 21.04.2025
ప్రదేశం : కృష్ణ, ఆంధ్రప్రదేశ్

కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం : విజయవాడ
డోర్ నెం. 54-15-18/6, యలమంచిలి కాంప్లెక్స్ (స్పెన్సర్స్) ఎదురుగా, విజయవాడ-520008. ఫోన్: 0866-2468600

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
1. **శ్రీ కరుణ్ కుమార్ కొలను, తండ్రి: కొలను రాము,** హెచ్.నెం. 43-76-14, బ్లాక్ నెం.76, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520015. (తనఖాదారు & ఋణగ్రహీత).
2. **శ్రీమతి వెంకటలక్ష్మి కొలను, భర్త: కరుణ్ కుమార్ కొలను,** హెచ్.నెం. 43-76-14, బ్లాక్ నెం.76, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520015. (సహ-ఋణగ్రహీత).
3. **శ్రీ మండలపు వెంకటేశ్వర్లు, తండ్రి: ఎం. తిరుపతి రెడ్డి,** హెచ్.నెం. 43-77-3, బ్లాక్ నెం. 77, అజిత్ సింగ్ నగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520015 (హామీదారు).

డియర్ సర్ / మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ బ్రాంచ్ నుండి శ్రీ కరుణ్ కుమార్ కొలను, శ్రీమతి వెంకటలక్ష్మి కొలను మరియు శ్రీ మండలపు వెంకటేశ్వర్లు పొందిన లోన్ వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	ఈ తేది నాటికి వడ్డీతో కలిపి బకాయి మొత్తం	వడ్డీ రేటు
హౌసింగ్‌లోన్ A/c. No. 37579740000088	రూ. 20,00,000/- తేది. 24.08.2016	రూ. 20,25,415.28/-	11.00%
MSME-TL A/c. No. 170006051139	రూ. 10,00,000/- తేది. 16.09.2022	రూ. . 6,44,676.32/-	13.55%
GECL A/c. No. 170001665523	రూ. 1,30,000/- తేది. 09.11.2021	రూ. 85,750.75/-	11.25%
MSME-OD A/c. No. 37511400000500	రూ. 9,50,000/- తేది. 18.02.2019	రూ. 9,79,546.05/-	13.25%
క్రెడిట్ కార్డు A/c. No. 125007767132	రూ. 88,320.76/-	రూ. 88,320.76/-	

మాకు తనఖా పెట్టిన వ్యక్తి/వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు/ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ **సదరు ఋణాన్ని తేది 08.04.2025న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఏ)గా వర్గీకరించింది.** అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ.38,23,709.16 (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల ఇరవై మూడు వేల ఏడు వందల తొమ్మిది రూపాయలు మరియు పదహారు పైసలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్(8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా-రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ, అజిత్‌సింగ్‌నగర్ కాలనీ, మొకాసా ముత్యాలంపాడు, డోర్ నెం. 42-76-5, అసెస్‌మెంట్ నెం.138569, బ్లాక్ నెం. 76, ప్లాట్ నెం. 1940, ఆర్.యస్.నెం. 17 భాగం, మొత్తం స్థలం 133-33 చ॥గ॥ లేదా 111-48 చ॥మీ॥ విస్తీర్ణంలో దక్షిణం వైపున **66-66 చ॥గ॥ లేదా 55-73 చ॥మీ॥ విస్తీర్ణంలోని ఆర్‌సిసి రూఫ్డ్ బిల్డింగ్. హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 1931, **దక్షిణం:** ప్లాట్ నెం. 1941, **పడమర:** మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 1940. **టైటిల్ హోల్డర్: శ్రీ కరుణ్ కుమార్ కొలను, తండ్రి: కొలను రాము.**

తేది: 11.04.2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

రొయ్యల ధర పతనం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరంప్రతినిధి

రొయ్యల సేకరణ ధర రోజురోజుకీ పతనమవుతోంది. ఆమెరికా సుంకాల పేరుతో ఇటీవల రొయ్య సేకరణ ధరల తగ్గించేసిన దళారులు.. ఇప్పుడు ఈ సుంకాలు తాత్కాలిక వాయిదా పడినా ధర పెంచకపోగా తగ్గించేస్తున్నారు. గత ఫిబ్రవరితో పోలిస్తే ప్రస్తుతం సేకరణ ధర గణనీయంగా తగ్గిపోయింది. వంద కౌంట్‌కు రూ.30, 90 కౌంట్‌కు రూ.30, 80 కౌంట్‌కు రూ.45, 70. 60. 50 కౌంట్లకు రూ.55 చొప్పున, 30 కౌంట్‌కు రూ.60 ధర తగ్గిపోయింది. విద్యుత్ ఛార్జీలు, మేత ఖర్చులు పెరిగిపోవడం, దళారులు కుమ్మక్కై ధరలను శాసిస్తుండడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని రొయ్యల రైతులు వాపోతున్నారు. ఎగుమతి ఏజెంట్లు, దళారులపై అధికార యంత్రాంగం పర్యవేక్షణ కొరవడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే రోజుల్లో సాగు విస్తీర్ణం తగ్గిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రపంచ దేశాలపై అమెరికా వాణిజ్య యుద్ధంలో భాగంగా భారతదేశం నుంచి తమ దేశానికి జరుగుతున్న ఎగుమతులపై 26 సుంకం విధించనున్నట్లు ట్రంప్ ఇటీవల ప్రకటించారు. ఈ నేపథ్యంలో రొయ్య సేకరణ ధరను దళారులు తగ్గించేశారు. అయితే, అమెరికా తన నిర్ణయాన్ని90 రోజులు వాయిదా వేసినా ధరను పెంచలేదు. పైగా తగ్గించేస్తున్నారు. బయట నుంచి కొనుగోలుదారులను రానీయకుండా ఫీడ్ షాపుల యజమానుల ద్వారా ఒత్తిడి తెస్తున్నారని, తమకే రొయ్యలు విక్రయించాలని దళారులు పట్టుబడుతున్నారని ఐ.పోలవరం, అమలాపురం రూరల్, తాళ్లరేవు, అయినవిల్లి, రామచద్రాపురం, ఉప్పలగుప్తం తదితర మండలాల రైతులు చెబుతున్నారు.

ఆశలు ఆవిరి

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 25 వేల కుటుంబాలు ఆక్వా రంగంపై ఆధారపడి ఉపాధి పొందుతున్నారు. 11 రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్లు ఉన్నాయి. 13 మంది ప్రధాన కొనుగోలు ఉన్నారు. ప్రపంచ మార్కెట్‌కు జిల్లా నుంచి ఏటా 1.20 లక్షల నుంచి 1.35 లక్షల మెట్రిక్ టన్నుల వరకూ ఎగుమతులు జరుగుతుంటాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో మంచి ధర లభించింది. అదే ఆశతో రైతులు వేసవి సాగు చేశారు. ప్రస్తుతం ధరలు లేక నష్టాలు చవిచూస్తున్నారు. .

ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ ORIX

(గతంలో OAIS ఆటో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌గా పిలువబడింది)
(ఓరిక్స్ ఆటో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క ఒక సహాయక సంస్థ)
నమోదిత కార్యాలయం : ప్లాట్ నం.94, మరోల్ కో-ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, అందేరి-కుర్ల రోడ్, అందేరి (ఇ), ముంబాయి-400 059
టెలిఫోన్ : +91 22 2859 5093/6707 0100/ ఫ్యాక్స్: +91 22 2852 8549
ఇమెయిల్: info@orixindia.com/ www.orixindia.com/ సిఐఎన్: U74900MH2006PLC163937

అనుబంధం-IV-A [రూల్ 8 (6)కు నిబంధన చూచుట] స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువుతూ, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సేట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ది సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయానికి అమ్మకం నోటీసు.

సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసు ఇవ్వడమేమనగా దిగువ వివరించిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టుట/చార్జ్ చేయబడినాయి, ఓరిక్స్ లీజింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనపరచుకొని క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతల నుండి దిగువ పేర్కొన్న మొత్తం రివకరీ కొరకు ఓరిక్స్ లీజింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ "ఏది ఎక్కడ ఉందో" "ఉన్నది ఉన్నట్లు" మరియు "ఏమైనా ఉంది ప్రాతిపదికన" **13.05.2025**న బహిరంగ వేలం ద్వారా విక్రయించబడుతుంది. రిజర్వ్ ధర మరియు బయానా మొత్తం (ఇఎమ్‌డి) ఇక్కడ క్రింద ఇవ్వబడ్డాయి.

రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతల పేరు / బకాయి మొత్తం / డిమాండ్ నోటీసు తేది	ఆస్తి వివరాలు	రిజర్వు ధర (రూ.లో) / ఇఎమ్‌డి / బిడ్ పెంపుదల మొత్తం
• కంద్రు సత్యనారాయణ, • కంద్రు శంకరరావు, • మెసెర్స్.నాగ సింధు స్పిన్నింగ్ అండ్ గిన్నింగ్ మిల్స్ ప్రైవేట్, • వెంకట నాగ మల్లేశ్వర రావు కంద్రు 15.04.2025 నాటికి రూ.1,70,77,888.87 డిమాండ్ నోటీసు తేది : 19.03.2024	ఆంధ్రప్రదేశ్-522503, గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రార్, మంగళగిరి మున్సిపల్ ఏరియా, మంగళగిరి వద్ద ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ రెసిడెన్షియల్ సైట్ విస్తీర్ణం 243 చ.గ.లు. లేదా 204.12 చ.మీ.లు. తో కలిపి డో.నం.195/బి1 లో ఆర్‌సిసి రూఫ్డ్ (గ్రౌండ్, 1వ మరియు 2వ అంతస్తు రెసిడెన్షియల్ భవనంతో అన్నీ సౌలభ్య హక్కులు మరియు **హద్దులు : తూర్పు :** అండె ఈశ్వరరావు ఆస్తి, **పడమర :** బట్టు వీరయ్య ఆస్తి, **ఉత్తరం :** మున్సిపల్ బజారు, **దక్షిణం :** కంద్రు సత్యనారాయణ ఆస్తి.	రూ.1,05,80,000/- (ఒక కోటీ ఐదు లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే) రూ.10,58,000/- (పది లక్షల యాభై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే) బిడ్ పెంపుదల మొత్తం రూ.50,000/- (యాభై వేల రూపాయలు మాత్రమే)

విక్రయం నియమాలు మరియు నిబంధనల కొరకు ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ ఏర్పాటు చేసిన లింక్ అనగా.. వెబ్‌సైట్ https://www.orixindia.com/sales-notice.php చూడవచ్చు.

సం/- అధీకృత అధికారి, ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్

తేది : 21.04.2025

నేటి నుంచి సామాజిక చైతన్య సాంస్కృతిక యాత్రలు

- జయప్రదం చేయాలని కెవిపిఎస్ పిలుపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం నుంచి సామాజిక చైతన్య సాంస్కృతిక యాత్రలు నిర్వహిస్తున్నట్లు కెవిపిఎస్ వెల్లడించింది. అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారితో నాటక ప్రదర్శన 'సంఘం శరణం గచ్ఛామి (బిఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రపై కళారూపకం) ఉంటుందని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యాత్ర కర్నూలు జిల్లాలో ప్రారంభమై మే 17న విజయవాడలో ముగుస్తుందని వెల్లడించారు. కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి, కడప, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, ఉభయ గోదావరి, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల్లో ఉంటుందని తెలిపారు. ముగింపు విజయవాడలో నిర్వహిస్తామని తెలిపారు. 14 జిల్లాల్లో 27 ప్రదర్శనలు ఉంటాయని వెల్లడించారు. ఈ నాటకాలను రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు జయప్రదం చేయాలని కోరారు.

సాంఘిక బహిష్కరణ చేసిన వారిపై చర్యలు

కాకినాడ జిల్లా, పిఠాపురం మండలం, మల్లం గ్రామ ఎస్‌సిలను సాంఘిక బహిష్కరణ చేసిన ఆ గ్రామ అగ్రకుల పెత్తందారులపై చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి కోరారు. ఈ మేరకు సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామికి ఆదివారం లేఖ రాశారు. కులవివక్ష పాటించడం నేరమని గ్రామంలో చాటింపు వేయించాలని, బహిష్కరణకు గురైన దళితులను ఆదుకునేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని కోరారు. ఈ లేఖ కాపీని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, సిఎంఓ ముఖ్యకార్యదర్శి, డిజిపి, సాంఘిక సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి, కమిషనర్‌తో పాటు కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్‌పిలకు పంపారు.

తెలంగాణాలో మండుతున్న ఎండలు

- ఆదిలాబాద్ 43.8 డిగ్రీల ఉష్ణోగ్రత

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

తెలంగాణా రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. గరిష్ట ఉష్ణోగ్రతలు చాలా జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. దీనికితోడు ఉక్కపోత కూడా పెరుగుతోంది. ఆదిలాబాద్ జిల్లాలో ఆదివారం అత్యధికంగా 43.5 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. వచ్చే మూడు రోజులపాటు గరిష్ట ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీల మేర పెరిగే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న తెలిపారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో వాతావరణ శాఖ ఆదిలాబాద్, కొమ్రంభీమ్ అసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, రాజన్నసిరిసిల్ల, మెదక్, వికారాబాద్, జగిత్యాల, కరీంనగర్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబ్‌నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్‌కర్నూల్, నల్లగొండ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికను జారీ చేశారు.

అదే సమయంలో వచ్చే రెండు రోజుల పాటు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో కూడిన ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే సూచనలు ఉన్నాయని పేర్కొన్నారు. ఒకటెండ్రు ప్రాంతాల్లో వడగండ్ల వాన కూడా పడే అవకాశముందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వచ్చే 48 గంటలపాటు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. అదే సమయంలో ఉక్కపోత ఉంటుంది. సాయంత్రం, రాత్రి సమయాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షం పడే అవకాశముందని తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

UMFB గుడివాడ బ్రాంచి (01461)
10/52-1, గౌరీశంకరపురం, గుడివాడ-521301.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

Schedule-6 (Rule 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రెండవ చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **UMFB గుడివాడ బ్రాంచి (01461)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: 1. శ్రీమతి పోలవరపు శ్రీదేవి,** డి.నెం. 54-20/8-10సి, ప్లాట్ నెం. 48, రోడ్డు నెం.3, కనకదుర్గ ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ, కృష్ణాజిల్లా, ఏపి-520008. **2. శ్రీ పోలవరపు జనార్ధన్,** తండ్రి: పోలవరపు జగదీశ్వర్ రావు, డి.నెం. 54-20/8-10సి, ప్లాట్ నెం. 48, రోడ్డు నెం.3, కనకదుర్గ ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ, కృష్ణాజిల్లా, ఏపి-520008. **3. శ్రీ పొట్లూరి వెంకట అప్పారావు,** తండ్రి: సూర్య నారాయణరావు, డి.నెం. 10/154-హెచ్-5, 4వ లైన్, రాజేంద్ర నగర్, గుడివాడ, కృష్ణాజిల్లా, ఏపి-521301. గారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 97,65,813.76** (అక్షరాలా తొంభై ఏడు లక్షల అరవై ఐదు వేల ఎనిమిది వందల పదమూడు రూపాయల డెబ్బై ఆరు పైసలు మాత్రమే) + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 26-09-2024**న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 9 ప్రకారము **తేది.15-04-2025**న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **UMFB గుడివాడ బ్రాంచి (01461)** వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 97,65,813.76** (అక్షరాలా తొంభై ఏడు లక్షల అరవై ఐదు వేల ఎనిమిది వందల పదమూడు రూపాయల డెబ్బై ఆరు పైసలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

తూర్పు గోదావరి జిల్లా, సామర్లకోట సబ్ రిజిస్ట్రార్, సామర్లకోట మండలం, భీమవరం గ్రామం, పాత ఆర్.ఎస్.నెం.89, కొత్త ఆర్.ఎస్.నెం.96/3లో విస్తీర్ణం ఎకరా 1.45 సెంట్లు లేదా 7018 చ.గ.ల ఖాళీ భూమి శ్రీమతి పోలవరపు శ్రీదేవి, భర్త: పోలవరపు జనార్ధన్ గారికి చెందినది. **ఐటమ్ నెం.1:** మొత్తం ఎకరా 4.30 సెంట్లలో ఎకరా 2.10 సెంట్లలో ఎకరా 0.60 సెంట్లు ఈ దిగువ హద్దులలో **తూర్పు:** దొండపాడు పంట కాలువ, **దక్షిణం:** మేకా వరలక్ష్మి గారి భూమి, **పడమర:** సర్పవరం పంట కాలువ, **ఉత్తరం:** చేకూరి భారతి గారి భూమి. **ఐటమ్ నెం.2:** మొత్తం ఎకరా 4.30 సెంట్లలో ఎకరా 2.10 సెంట్లలో ఎకరా 0.50 సెంట్లు ఈ దిగువ హద్దులలో **తూర్పు:** దొండపాడు పంట కాలువ, **దక్షిణం:** పోలవరపు జనార్ధన్ గారి భూమి, **పడమర:** సర్పవరం పంట కాలువ, **ఉత్తరం:** మేకా సౌజన్య గారి భూమి. **ఐటమ్ నెం.3:** మొత్తం ఎకరా 4.30 సెంట్లలో ఎకరా 0.35 సెంట్లు ఈ దిగువ హద్దులలో **తూర్పు:** దొండపాడు పంట కాలువ, **దక్షిణం:** మేకా సౌజన్య గారి భూమి, **పడమర:** సర్పవరం పంట కాలువ, **ఉత్తరం:** కల్తూరి వెంకట నరేంద్రబాబు గారి భూమి.

తేది: 15-04-2025
ప్రదేశము: గుడివాడ
అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

సమోదు కార్యాలయం చిరునామా : 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సుల బిజినెస్ పార్క్, గనపత్‌రావు కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబాయి-400013.
శాఖ చిరునామా : డో.నం: 54-15-4సి/1, 5వ అంతస్తు, ఆర్‌కె గల్లెరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీసు రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ భవనం, విజయవాడ-520008

స్థిరాస్తి యొక్క విక్రయం కొరకు నోటీసు
(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1)తో చదువుతూ రూల్ 8(6) క్రింద)
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు రూల్ 9(1) తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు 30 రోజుల ఇ-వేలం నోటీసు

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్‌ఎఫ్‌ఎల్)కి తనఖాగా ఉంచబడిన స్థిరాస్తిని క్రింద వివరించిన స్థిరాస్తిని గురించి సాధారణ ప్రజలుకు మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత లేదా వారి చట్టపరమైన వారుసులు/ప్రతినిధులు (రుణగ్రహీతలు)లకు దీని ద్వారా నోటీసు ఇవ్వడింది. టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క ఆధీకృత అధికారి తీసుకున్న స్వాధీనం **22.05.2025**న దిగువ పేర్కొన్న రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలు బకాయిలను రికవరీ చేయడానికి "ఎక్కడ ఉందో అలాగే ఉంది" మరియు "ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది" ఆధారంగా. రిజర్వ్ ధర మరియు బయానా దిగువన పేర్కొనబడ్డాయి. ఏదైనా వాయిదా/విక్రయాలు నిలిపివేయబడినప్పుడు, పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్/ఆస్తి దీని ద్వారా విక్రయించబడుతుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. **ఇ -వేలం 22.05.2025న మ. 2గం.లకు .** ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి యొక్క డిమాండ్ డ్రాఫ్ట్‌ను కలిగి ఉన్న సీల్డ్ ఎన్వలప్‌ను టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ ఆధీకృత అధికారికి బ్రాంచ్ అడ్రసు: **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్,** డోర్ నెం. 54.15.4సి/1, 5వ అంతస్తు, ఆర్.కె. గల్లెరియా శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్డు, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద **21.05.2025, సా.5గం.ల లోపు** సమర్పించాలి. క్రింద వివరించిన క్లుప్త వివరాల ప్రకారం సురక్షి ఆస్తి/ స్థిరాస్తి విక్రయం "పరిస్థితి ఉన్న చోటనే" ఉంటుంది.

క్ర సం.	లోన్ అకౌంట్ నెం.	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) చట్టపరమైన వారసులు/ న్యాయ ప్రతినిధి/ హామీదారు(లు) పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వ్ ధర	బయానా మొత్తం	స్వాధీనతా విధానం	బకాయి మొత్తం
2.	10264983	శ్రీ. చంద్రశేఖర రావు కైతేపల్లి, శ్రీమతి. పొలిమట్ల శిరీష	రూ.6,98,410/- (ఆరు లక్షల తొంభై ఎనిమిది వేల నాలుగు వందల పది రూపాయలు మాత్రమే) మరియు 23.11.2024	రూ.6,61,000/- (ఆరు లక్షల అరవై ఒక్క వేల రూపాయలు మాత్రమే)	రూ.66,100/- (అరవై ఆరు వేల ఒక వంద రూపాయలు మాత్రమే)	భౌతికం	14.04.2025 నాటికి రూ.7,50,795/- (ఏడు లక్షల యాభై వేల ఏడు వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే)
3.	9790044	డి. శేఖర్, కవిత దాస	రూ.36,91,304/- (ముప్పై ఆరు లక్షల తొంభై ఒక్క వేల మూడు వందల నాలుగు రూపాయలు మాత్రమే) మరియు 12.08.2023	రూ. 48,57,000/- (నలభై ఎనిమిది లక్షల యాభై ఏడు వేల రూపాయలు మాత్రమే)	రూ. 4,85,700/- (నాలుగు లక్షల ఎనభై ఐదు వేల ఏడు వందల రూపాయలు మాత్రమే)	భౌతికం	14.04.2025 నాటికి రూ.46,30,081/- (నలభై ఆరు లక్షల ముప్పై వేల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే)

(క్ర.సం. 2) **స్థిరాస్తి వివరణ :** కృష్ణాజిల్లా-521185, నందిగామ సబ్ రిజిస్ట్రీ, చందర్లపాడు మండలం, కోనాయపాలెం గ్రామ పంచాయతీ ఏరియా, కోనాయపాలెం గ్రామంలో శ్రీ.కైతేపల్లి చందరశేఖర పేరు మీద ఉన్న వైడ్ సెట్టిల్‌మెంట్ డీడ్ నం.2093/2018, ప్లాట్ నం.106, ఆర్.ఎస్.నం.83/3లో ఉన్న స్థలం మొత్తం పరిధి 165 చ.గ.లు. లేదా 137.96 చ.మీ.లు. బయట విస్తీర్ణం ఎ.లు. 5.00 సెంట్లు. **హద్దులు : తూర్పు :** 40 అ.లు. వెడల్పు రోడ్డు 33.0 అ.లు., **పడమర :** ప్లాట్ నం.113; 33.0 అ.లు., **ఉత్తరం :** ప్లాట్ నం.107; 45.0 అ.లు., **దక్షిణం :** ప్లాట్ నం.105; 45.0 అ.లు.

(క్ర.సం. 3) **స్థిరాస్తి వివరణ :** కృష్ణాజిల్లా, కంచికచర్ల సబ్ రిజిస్ట్రీ, పరిటాల గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న సిఆర్‌డిఎ ఎల్.పి.నం.122/2015, ప్లాట్ నం.5, ఆర్.ఎస్.నం.18(పి) లో శ్రీ.డి.శేఖర్ పేరు మీద ఉన్న వైడ్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.162/2017 మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ విస్తీర్ణం 148.85 చ.గ.లు. మరియు ఆ స్లాబ్ ఏరియా 1710. **హద్దులు : తూర్పు :** 40 అ.లు. వెడల్పు రోడ్డు, **పడమర :** రావూరి మల్లికార్జున రావు మరియు కళ్యాణం వెంకట నరసయ్య స్థలాలు, **ఉత్తరం :** ప్లాట్ నం.6, **దక్షిణం :** ప్లాట్ నం.4

వేలంలో, ప్రజలు తమ బిడ్(ల)ని వ్యక్తిగతంగా సమర్పించడానికి సాధారణంగా ఆహ్వానించబడతారు. ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి, ఈ విక్రయానికి సంబంధించి ఏదైనా విధిని నిర్వర్తించకూడదు, అయితే, విక్రయించబడిన స్థిరాస్తిపై ఏదైనా ఆసక్తిని పొందేందుకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వేలం వేయకూడదు, సంపాదించకూడదు లేదా సంపాదించడానికి ప్రయత్నించకూడదు.

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో సూచించిన షరతులకు లోబడి ఉండవలెను మరియు తదుపరి షరతులు అనుసరించవలెను :

గమనిక : ఇ-వేలం 22.05.2025న మ.2.00గం.ల నుండి 3.00గం.ల మధ్యన ప్రతి 5 నిమిషాల పొడగింపుతో పోర్టల్ http://bankauctions.in/ ద్వారా జరుగుతుంది.

నియమాలు మరియు నిబంధనలు :

1) దిగువ షెడ్యూల్‌లో ప్రత్యేకంగా పేర్కొన్నట్లుగా క్రింది సంతకందారునికి ఉన్నంత సమాచారం మేరకు సరైనవి, కాని క్రింది సంతకందారుడు ఈ ప్రొక్లేమేషన్‌లో ఏదేని పొరపాటు, మిస్‌స్టేట్‌మెంట్ లేదా లోపానికి సమాధానం ఇవ్వరు. మొత్తం బిడ్ లేదా బిడ్డరుదారుకు ఏదేని వివాదాలు తలెత్తితే, ఆ లాట్ మళ్లీ ఒకసారి వేలం కొరకు ఉంచబడును. 2) ఆస్తిని రిజర్వు ధర కంటే తక్కువ ధరకు విక్రయించబడదు. **3) బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/- (పది వేల రూపాయలు).** 4) ఆస్తి కొనుగోలు కోసం సమర్పించిన అన్ని బిడ్‌లు పైన పేర్కొన్న విధంగా ఎర్నెస్ట్ మనీతో పాటు "టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" కి అనుకూలంగా ఉండే డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా అందించబడతాయి. చెల్లించవలసిన శాఖ చిరునామా: ఎన్‌ఆఎఫ్‌టి/ ఆర్‌టిజిఎస్/ ఐఎమ్‌పిఎస్ ద్వారా ఇఎమ్‌డి కోసం, దయచేసి ఆధీకృత అధికారిని సంప్రదించండి. వేలం సఫలీకృతంకాని బిడ్డరుదారులకు డిమాండ్ డ్రాఫ్టులు తిరిగిఇవ్వబడును. 5) అధికృతగల బిడ్డరుదారు బిడ్‌కు చట్టపరంగా అర్హతపొందినగా అన్నివిధాలా కల్పించిన ఏదేని లాట్ కొనుగోలుదారుగా ప్రకటించబడతారు మరియు తదుపరిగా అతని ద్వారా బిడ్ మొత్తం రిజర్వు ధర కంటే తక్కువగా ఉండరాదు. ఆఫర్‌చేసిన ధర సరిగాలేనట్లుగా స్పష్టంగా కనిపిస్తే అత్యధిక బిడ్ యొక్క క్షీణత అనుమతించుట ఆధీకృత అధికారి యొక్క విచక్షణ మేరకు ఉంటుంది. 6) రికార్డు అయిన కారణాల కొరకు అమ్మకమును వాయిదా వేయుట/నిలుపివేయుట అనునది 'ఆధీకృత అధికారి' యొక్క విచక్షణ మేరకు ఉంటుంది. 7) ఆస్తి యొక్క తనిఖీ **14.05.2025న ఉ.11 గం.ల నుండి సా.5.00గం.ల మధ్యలో** ముందస్తు నియామకంతో చేపట్టవచ్చును. 8) కొనుగోలుదారుగా ప్రకటించబడు వ్యక్తి, సదరు డిక్లేరేషన్ తరువాత వెంటనే, కొనుగోలుచేసిన మొత్తం/బిడ్‌లో ఇరవై ఐదు శాతంను 24 గం.లలోపు **'ఆధీకృత అధికారి'**కి డిపాజిట్ చేయవలెను మరియు సదరు డిపాజిట్ విషయంలో విఫలమైన యెడల, ఆస్తి వెంటనే ప్రైవేట్ ట్రీటీ ద్వారా తాజా వేలం/అమ్మకానికి ఉంచబడుతుంది. 9) పై విధంగా చేసిన ప్రారంభ డిపాజిట్ విషయంలో, కొనుగోలు యొక్క మిగిలిన మొత్తంను ఆస్తి అమ్మకం నిర్ధారణ తేది నుండి 15వ రోజున లేదా ఆలోగా ఆధీకృత అధికారి కొనుగోలుదారు చెల్లించవలెను, లేదా ఒకవేళ 15వ రోజు ఆదివారం లేదా ఇతర సెలవు రోజువస్తే, 15వ రోజు తరువాత మొదటి రోజున చెల్లించవలెను. 10) పైన పేర్కొన్న సమయంలో ఏదైన విఫలం చెందితే, ప్రైవేట్ ట్రీటీ ద్వారా ఆస్తిని తాజాగా వేలం/విక్రయం జరుపబడును. డిపాజిట్ టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ద్వారా ఇఎండి సహా వదులుకోవాల్సి ఉంటుంది మరియు విఫలమైన కొనుగోలుదారుడు ఆస్తి దావాలు కోల్పోవలసి ఉంటుంది. 11) పై పట్టిక ప్రకారం ఆస్తికి సంబంధించిన **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి తెలిసినంత వరకు ఏదేని రుణాభారాలు వివరాలు లేవు. ఆస్తి పన్ను, విద్యుత్ మొదలైన చట్టబద్ధమైన బాధ్యతల ప్రాంతాలతో సహా ఆస్తిపై భారాలకు సంబంధించి వారి స్వంత స్వతంత్ర విచారణలు చేయాలని ఉద్దేశించిన బిడ్డర్ సూచించబడ్డారు. **12) ఏదైనా ఇతర వివరాల కోసం లేదా ఇ-వేలం పై ఆన్ లైన్ శిక్షణ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెసెర్స్.4క్లోజర్, బ్లాక్ నం.605 ఎ, 6వ అంతస్తు, మైత్రివనం కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట, హైదరాబాద్-500038. ఇ మెయిల్ : info@bankauctions.in లేదా మనిష్ బన్సాల్, ఇ మెయిల్ ఐడి: Manish.bansal@tatacapital.com ని సంప్రదించవచ్చు.** అధీకృత అధికారి ఫోన్ నెం. 8588983696, దయచేసి మీ ప్రశ్నను వాట్సప్ నెం. 9999078669 లో పంపండి. **13)** 1% టిడిఎస్ వర్తింబడును మరియు గరిష్టంగా ప్రకటించిన బిడ్ మొత్తం మీద అత్యధిక బిడ్డర్ ద్వారా చెల్లించబడుతుంది. యజమాని/రుణగ్రహీత(లు) యొక్క పాన్‌లో అత్యధిక బిడ్డర్ ద్వారా పేమెంట్ చెల్లించాల్సిన అవసరం ఉంటుంది మరియు ఒక చలాన్ కాపీ మా కంపెనీకి దాఖలు చేయాల్సి ఉంటుంది. **14) పై వివరాలకు సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ https://surl.li/vveqji లో పొందుపరిచిన క్రింది లింక్‌ను చూడవచ్చు. 15)** దయచేసి **https://www.tatacapital.com/property-disposal.html** లింక్‌ని కూడా సందర్శించండి.

దయచేసి గమనించండి- టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ ఈ ఆస్తి అమ్మకం/ వేలం కోసం పేర్కొన్న వేలం భాగస్వామితో పాటు ఏ బ్రోకర్/ఏజెంట్‌ను నిమగ్నం చేయలేదు. ఆసక్తి ఉన్న పార్టీలు ఈ విషయంలో అన్ని సందేహాలు మరియు విచారణల కోసం దిగువ సంతకం చేసిన ఆధీకృత అధికారిని మాత్రమే సంప్రదించాలి.

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
తేది : 21.04.2025
సం/- అధీకృత అధికారి, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

జెడి వాన్స్ పర్యటనకు వ్యతిరేకంగా నేడు నిరసనలు

- ఎపి రైతు, కౌలు రైతు సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో
అమెరికా ఉపాధ్యక్షులు జెడి వాన్స్ పర్యటనను వ్యతిరేకిస్తూ సోమవారం నిరసనలు నిర్వహించాలని ఎపి రైతు సంఘం, ఎపి కౌలు రైతు సంఘాల రాష్ట్ర కమిటీలు పిలుపునిచ్చాయి. అమెరికా ప్రభుత్వం తరపున దేశంలో ఒప్పందాలు చేసుకునేందుకు వస్తున్న అమెరికా ఉపాధ్యక్షులు జెడి వాన్స్ పర్యటనకు భారత రైతు సంఘాలు వ్యతిరేకిస్తున్నాయని ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి కృష్ణయ్య, బి ప్రభాకర్ రెడ్డి, ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై రాధాకృష్ణ, ఎం హరిబాబు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారత వ్యవసాయ ఉత్పత్తులపై విపరీతంగా సుంకాలు విధిస్తూ, దేశ వ్యవసాయ రంగాన్ని అమెరికా దెబ్బతీస్తుందన్నారు. రైతు సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే నిరసనల్లో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

పోరాటాల ఫలితంగానే డిఎస్‌సి నోటిఫికేషన్

- డివైఎఫ్‌ఐ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో
రాష్ట్రంలో నిరుద్యోగులు ఐక్యంగా అనేక పోరాటాలు చేయడంతోనే డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల సాధ్యమైందని డివైఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డిఎస్‌సి నోటిఫికేషన్‌ను స్వాగతిస్తున్నట్లు డివైఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వై రాము, జి రామన్న ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులకు నోటిఫికేషన్‌కు సంబంధించి భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని కోరారు. రాష్ట్రంలో 30 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండగా, కేవలం 16,347 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగులను తీవ్ర నిరాశకు గురి చేసిందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో స్పెషల్ డిఎస్‌సి ఊసే ప్రభుత్వం ఎత్తకపోవడాన్ని తప్పుబట్టారు. జిల్లాకు ఒకే పేపర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ నోటిఫికేషన్ లేనందున అభ్యర్థులకు వయోపరిమితి సడలింపుపై రాష్ట్ర ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించాలని కోరారు. పిఇటి పోస్టుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. పరీక్ష గడువు 70 నుంచి 90 రోజులైనా పెంచాలని కోరారు. పోరాటాల సందర్భంగా డివైఎఫ్‌ఐ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

కార్మిక, కర్షకులకు మోడీ సర్కారు ద్రోహం

- మే 20న జాతీయ సమ్మెను జయప్రదం చేయండి
- స్ఫూర్తివంతంగా మేడే వేడుకలు
- సిఐటియు అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ కె హేమలత

సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న కె హేమలత, వేదికపై సిహెచ్ నర్సింగరావు తదితరులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్
దేశంలోని కార్మిక, కర్షకులకు మోడీ సర్కారు ద్రోహం చేస్తోందని సిఐటియు అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ కె హేమలత పేర్కొన్నారు. కార్మిక చట్టాలను, హక్కులను కాలరాస్తోందని తెలిపారు. ఈ క్రమంలో కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని కోరుతూ, కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ మే 20న తలపెట్టిన అఖిల భారత సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. విశాఖలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హేమలత హాజరై మాట్లాడారు. బ్రిటిష్ కాలం నుంచి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్స్‌గా మోడీ ప్రభుత్వం మార్చివేసిందన్నారు. కార్మిక సంఘాలను బలహీనం చేసేందుకు, శ్రమదోపిడీని పెంచేందుకు, అక్రమ తొలగింపులను, పని భారాన్ని ప్రశ్నించే అవకాశం లేకుండా చేసేందుకు ఈ లేబర్ కోడ్స్‌ను తెచ్చిందన్నారు. దీంతో పని గంటలు పెరగనున్నాయని తెలిపారు. యజమానులు కార్మిక చట్టాలను ఉల్లంఘించినా గతంలోలా జైలుకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, కొంత జరిమానా కడితే సరిపోయే విధంగా చట్టాలలో మార్పులు చేశారన్నాని వివరించారు. కార్మికులు చేసే పోరాటాలను నేరాలుగా పరిగణించేలా చట్టాల రూపకల్పన ఉందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అదాని, అంబానిలకు దేశ సంపదను దోచిపెడుతూ కార్పొరేట్ అనుకూల విధానాలు అవలంబిస్తూ కార్మిక, కర్షకులకు ద్రోహం చేస్తోందని తెలిపారు. ప్రజల త్యాగాలతో జాతి నిర్మించుకున్న విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ సహా పలు ప్రభుత్వరంగ సంస్థలను, ప్రకృతి వనరులను ప్రయివేటుపరం చేస్తోందని వివరించారు. ప్రభుత్వం కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ సామాన్యులపై భారాలు మోపడం దారుణమన్నారు. సమాజంలో మత వైషమ్యాలు పెంచి చీలికలు తెచ్చే కుట్రలు జరుగుతున్నాయని తెలిపారు. మత విద్వేషాలు రెచ్చగొట్టడానికే వక్ఫ్ చట్టంలో మోడీ ప్రభుత్వం మార్పులు చేసిందన్నారు. ధరల పెరుగుదల, అవసరాలు దృష్టిలో పెట్టుకొని కార్మికుల కనీస వేతనం నెలకు రూ.26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని, కనీస పెన్షన్ రూ.పది వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులను, స్కీం వర్కర్లను రెగ్యులర్ చేయాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను స్ఫూర్తివంతంగా జరపాలని పిలుపునిచ్చారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినాన్ని 12 నుండి 14 గంటలుగా మార్చాలని చూస్తున్నారన్నారు. పోరాటాలతోనే హక్కులు సాధ్యమని, రానున్న కాలంలో ఐక్యపోరాటాలు నిర్వహించాలని అన్నారు. విద్యుత్ ప్రయివేటీకరణ ఆపాలని, భారాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం అఖిల భారత ఉపాధ్యక్షులు జి బేబిరాణి, రాష్ట్ర నాయకులు వి ఉమామహేశ్వరరావు, అజయ్ కుమార్, కె సుబ్బరావమ్మ, కె ధనలక్ష్మి, ముజఫర్ అహ్మద్, దయా రమాదేవి, కె ఉమామహేశ్వరరావు, ఆర్‌వి నర్సింహారావు, ఆర్‌కెఎస్‌వి కుమార్, డిఎన్‌విడి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

జిలెటిన్ స్టిక్స్ అక్రమ రవాణాపై విచారణ

- హోంమంత్రి అనిత ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో
బాపట్ల జిల్లాలో గ్రానైట్ వ్యాపారం ముసుగులో జిలెటిన్ స్టిక్స్ అక్రమ రవాణా చేస్తున్న ఓ వ్యక్తి నుంచి భారీగా పేలుడు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్న ఘటనపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశిస్తున్నట్లు హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఇదే విషయంపై డిజిపి హరీష్‌కుమార్ గుప్తా, బాపట్ల జిల్లా ఎస్‌పి తుషార్‌డూడితో ఫోన్‌లో మాట్లాడినట్లు ఆమె ఆదివారం తెలిపారు. భారీ పేలుడు పదార్థాలు లభ్యం కావడం వెనుక రాజకీయ కుట్ర ఏమైనా ఉందా అనే కోణంలో కూడా విచారించాలని ఆదేశించినట్లు తెలిపారు. టన్నుల కొద్దీ పేలుడు సామగ్రి ఉన్నట్లు బాపట్ల జిల్లా ఎస్‌పికి, నిఘా విభాగం అధికారులకు సమాచారం రావడంతో పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైందన్నారు. టన్నుల కొద్దీ జిలెటిన్ స్టిక్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని, 2023లో వినుకొండ వద్ద పేలుడు సామగ్రి బ్లాస్టుకు లింక్ ఉందా అనే విషయాన్ని తేల్చాలని పోలీస్ అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు.
గత పంచాయతీ ఎన్నికల సమయంలో బల్లికురవలో బ్లాస్టింగ్ మెటీరియల్‌తో ఓ వ్యక్తి మృతిచెందారని తెలిపారు.

వడగాడ్పులతో ఉక్కిరి బిక్కిరి

- నంద్యాల జిల్లా ఔకులో 42.6 డిగ్రీలు నమోదు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో
రాష్ట్రంలో ఎండల తీవ్రత, వడగాడ్పుల నేపథ్యంలో వృద్ధులు, చిన్నారులు ఉక్కిరి బిక్కిరవుతున్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇళ్లనుంచి బయటకు రాలేని పరిస్థితులు నెలకొన్నాయి. వడగాడ్పుల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు తలకు టోపీ, ఖర్చీఫ్ కట్టుకోవాలని, గొడుగు ఉపయోగించాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. ఈ మేరకు ఆదివారం ఆ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ ఒక ప్రకటన విడుదల చేశారు. అకస్మాత్తుగా పిడుగులతో పడే వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

31 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు
ఈ నెల 21న రాష్ట్ర వ్యాప్తంగా 31 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, మరో 20 మండలాల్లో వడగాడ్పులు వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. తీవ్ర వడగాడ్పులు వీచే మండలాల్లో శ్రీకాకుళం జిల్లాలో 4, విజయనగరంలో 16, పార్వతీపురం మన్యంలో 11 మండలాలు ఉన్నాయి. వడగాడ్పులు వీచే జాబితాలో శ్రీకాకుళం 1, విజయనగరం 8, పార్వతీపురం మన్యం 4, అల్లూరి 1, విశాఖ 1, అనకాపల్లి జిల్లాలో 5 మండలాలు ఉన్నాయి. ఆదివారం నంద్యాల జిల్లా ఔకులో 42.6 డిగ్రీలు, తిరుపతి జిల్లా వెంకటగిరి, చిత్తూరు జిల్లా నగరి, ప్రకాశం జిల్లా పునుగోడులో 42.5 డిగ్రీల చొప్పున, నెల్లూరు జిల్లా మనుబోలులో 42.4, పల్నాడు జిల్లా వినుకొండ, వైఎస్‌ఆర్ జిల్లా ఉప్పలూరులో 42.2 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

రైతు నిప్పు పెట్టడంతో దగ్ధమవుతున్న పొగాకు

పొగాకు బేళ్లకు నిప్పు

- రైతు వినూత్న నిరసన
- ప్రయివేటు కంపెనీ నిర్వాకంపై తిరగబడ్డ రాజవొమ్మంగి రైతులు

ప్రజాశక్తి - రాజవొమ్మంగి (అల్లూరి జిల్లా)
ఆరుగాలం శ్రమించి పంటపై అప్పు చేసి, పెట్టుబడి పెట్టి, తీరా పండించిన పొగాకు బేళ్లను అమ్మడానికి తీసుకురాగా సదరు ప్రయివేటు కంపెనీ కొనుగోలు చేయనని చెప్పడంతో కడుపు మండిన ఓ రైతు ఆ కంపెనీ ఎదుటే తాను తెచ్చిన బేళ్లపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టి తగలబెట్టారు. ఈ సంఘటన అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. బడదనాంపల్లి గ్రామంలో వంద మందికిపైగా రైతులు సుమారు 50 ఎకరాల్లో పొగాకు సాగు చేశారు. ఎకరాకు రూ.15 వేల నుంచి 20 వేల వరకు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టారు. ఎరువులు, దుక్కు, కూలీల రూపేణా ఈ సారి ఎక్కువగానే ఖర్చయింది. ఈ క్రమంలో బడదనాంపల్లికి చెందిన పొగాకు రైతు కె.కమలాకర్ పొగాకు బేళ్లను అదే గ్రామంలోని ప్రయివేటు కంపెనీ కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చారు. కంపెనీ ప్రకటించిన ధర ఇవ్వకపోగా, కొనుగోలు లక్ష్యాన్ని తాము చేరుకున్నామని, ఇక కొనుగోలు చేయబోమని అక్కడి నిర్వాహకులు తెలిపారు. దీంతో కడుపు మండిన రైతు కమలాకర్ పొగాకు బేళ్లను అక్కడే తగులబెట్టాడు. అక్కడే ఉన్న తోటి రైతులు కంపెనీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలుత కంపెనీ కిలో పొగాకును రూ.150కి కొనుగోలు చేస్తానని చెప్పి, నాణ్యత, ఇతర కారణాలు చెప్పి రూ.100 నుంచి రూ.110 మధ్య ధరకే కొనుగోలు చేసిందని వారు వాపోయారు. దీంతో తామంతా నష్టపోయామని తెలిపారు. రైతులు ఒక్కసారిగా తిరగబడే సరికి వారి వద్ద ఉన్న పొగాకును చివరకు కంపెనీ ప్రతినిధులు కొనుగోలు చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని పలువురు రైతులు, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

విజయవాడ వెస్టు బైపాస్‌పై ప్రధాని సభకు వాహనాల అనుమతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి/అమరావతి బ్యూరో
ప్రధాని మోడీ పర్యటన సందర్భంగా మే 2న గుంటూరు జిల్లా కాజ-గుండుగొలను మధ్య జాతీయ రహదారిగా నిర్మిస్తున్న విజయవాడ వెస్టు బైపాస్ రోడ్డుపై తాత్కాలికంగా రాకపోకలకు అనుమతి ఇవ్వనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ రాజధాని అమరావతికి రానున్న నేపథ్యంలో వివిధ జిల్లాల నుంచి వచ్చే వాహనాల్లో కొన్నింటిని ఈ రహదారి ద్వారా మళ్లించాలని నిర్ణయించారు. ఈ మేరకు కేంద్ర ఉపరితల రవాణా శాఖ నుంచి జాతీయ రహదారుల సంస్థ అధికారులు అనుమతి పొందారు. గొల్లపూడి నుంచి కాజ వరకు నిర్మిస్తున్న బైపాస్ నాలుగో ప్యాకేజిలో ఇరు వైపులా వాహనాలు వచ్చి వెళ్లేందుకు అనుమతి ఇవ్వనున్నారు. ప్రధాని సభకు ఎన్‌టిఆర్, కృష్ణా, ఏలూరు తదితర జిల్లాల నుంచి వచ్చే బస్సులు, ఇతర వాహనాలను విజయవాడ-హైదరాబాద్ హైవేలో గొల్లపూడి వద్ద నుంచి కృష్ణా నదిపై నిర్మించిన కొత్త బ్రిడ్జి మీదుగా తుళ్లూరు మండలం వెంకటపాలెం, సీడ్ యాక్సిస్ రోడ్డు మీదుగా సర్వీసు రోడ్డులోకి మళ్లిస్తారు. సభ అయ్యాక అదే మార్గంలో వాహనాలు తిరుగు ప్రయాణంలో వెళ్తాయి. కాజ-విజయవాడ వెస్టు బైపాస్‌లో భాగంగా కృష్ణానదిపై మూడేసి లైన్ల రహదారులతో రెండు వంతెనలు నిర్మించగా అందులో ఒకటి ఇప్పటికే సిద్ధం చేశారు. గుంటూరు వైపు నుంచి వచ్చే వాహనాలను కాజ సమీపంలోని విజయవాడ బైపాస్ మీదుగా హాయ్‌ల్యాండ్ రోడ్డు, రైల్వే లైన్ దాటాక నిడమర్రు రోడ్డు వరకు అనుమతిస్తారు. నిడమర్రు నుంచి రాజధాని రహదారులపై వాహనాలు ప్రధాని సభకు వెళ్తాయి.

ప్రధాని సభ ఏర్పాట్లపై నేడు మంత్రివర్గ ఉప సంఘం భేటీ
ప్రధాని నరేంద్ర మోడీ మే 2న అమరావతిలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 21న సచివాలయంలో మంత్రివర్గ ఉప సంఘం భేటీ కానుంది. ఇప్పటికే మోడీ పర్యటన నేపథ్యంలో ఉన్నతాధికారులు కసరత్తు ప్రారంభించారు. ప్రధాని పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రభుత్వం 31 మంది ఐఎఎస్, ఐపిఎస్ అధికారులను కేటాయించింది. రాష్ట్ర స్థాయి నోడల్ అధికారిగా జి వీరపాండియన్‌కు బాధ్యతలు అప్పజెప్పింది. పిఎం కార్యాలయం, ఎస్‌పిజి, సిఎంఒతో సమన్వయం చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. శాంతి భద్రతల అదనపు డిజి మధుసూదన్‌రెడ్డికి సమన్వయ బాధ్యతలు కేటాయించారు.

మేధస్సును కదిలించేది 'శ్రమ కావ్యం'

- ప్రముఖ సినీ గేయ రచయిత, కవి సుద్దాల అశోక్ తేజ

కార్యక్రమంలో మాట్లాడుతున్న సుద్దాల అశోక్‌తేజ

ప్రజాశక్తి - అనంతపురం ప్రతినిధి
మేధస్సును కదిలించేది శ్రమ కావ్యం, గానం అని ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. సుద్దాల అశోక్ తేజ రచించిన శ్రమ కావ్యం గానం పుస్తక పరిచయ కార్యక్రమం అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సిఐటియు, ఐద్వా, యుటిఎఫ్, ఎస్‌ఎఫ్‌ఐ, సాహితీ స్రవంతి ఆధ్వర్యాన ఆదివారం జరిగింది. కేంద్ర సాహితీ అవార్డు గ్రహీత ఆచార్య రాజపాలెం చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సుద్దాల అశోక్ తేజ జీవితం గురించి సాహితీ స్రవంతి నాయకులు డాక్టర్ ప్రగతి తెలిపారు. అనంతరం శ్రమ కావ్యంను ఉద్దేశించి ఆచార్య చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. సుద్దాల అశోక్ తేజ సినీ రచయిత మాత్రమే కాదని ఆయన రచనలు శ్రమ శక్తిని చాటి చెప్పేవిగా ఉన్నాయని తెలిపారు. శ్రమ కావ్యమే కాకుండా నేను అడవి, శూద్రగంగా వంటి రచనలు గొప్పగా ఉన్నాయని కొనియాడారు. అనంతరం సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ శ్రమ కావ్యం గానం గురించి వివరించారు. ఇందులో శ్రమ విలువను ఎంతో గొప్పగా వివరించినట్టు తెలిపారు. శ్రమ అన్నది మేధో శ్రమ, శారీరక శ్రమ రెండు రకాలుగా ఉంటుందని చెప్పారు. ఈ రెండు కలిసి ప్రయాణం సాగిస్తుంటాయని వివరించారు. దీన్ని శ్రమాయణం అని కూడా చెప్పవచ్చున్నారు. శ్రమ ద్వారానే సామాజిక గమనం ఉంటుందని శ్రమ కావ్యం గానం ద్వారా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్ర, సిఐటియు నాయకులు ఆర్‌వి. నాయుడు, యుటిఎఫ్ జిల్లా నాయకులు లింగన్న, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప, సిఐటియు రాష్ట్ర నాయకులు వి.రాంభూపాల్, మానవ హక్కుల వేదిక నాయకులు ఎస్‌ఎం బాషా, సామాజికవేత్త బోస్, మానవతా రక్తదాతల తరిమెల అమర్నాథ్ రెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

గొల్లపూడి గ్రామ పంచాయతీకిజాతీయ పురస్కారం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో
పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా కేంద్రం ప్రకటించిన జాతీయ స్థాయి అవార్డుల్లో రాష్ట్రంలోని గొల్లపూడి గ్రామ పంచాయతీకి అవార్డు లభించినట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ వెల్లడించింది. ఆత్మ నిర్భర్ పంచాయతీ కేటగిరిలో ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడి గ్రామ పంచాయతీ మూడో స్థానం సాధించినట్లు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆ శాఖ పేర్కొంది. సొంత ఆదాయ వనరులు పెంపొందించుకున్న పంచాయతీలకు ఇచ్చే ఈ అవార్డును గొల్లపూడి గ్రామ పంచాయతీ దక్కించుకున్నట్లు చెప్పారు. ఈ నెల 24న పంచాయతీరాజ్ దివస్ సందర్భంగా బీహార్‌లోని మధుబనిలో జరిగే జాతీయ స్థాయి వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోడీ అవార్డులు ప్రదానం చేయనున్నారు.

తిరుమల ఘాట్ రోడ్డులో కారు దగ్ధం

ప్రజాశక్తి- తిరుమల: తిరుమల రెండో ఘాట్ రోడ్డులో పెనుప్రమాదం తప్పింది. తిరుమల ఘాట్ రోడ్డులో కారు దగ్ధమైంది. ప్రయాణికులు క్షేమంగా బయటపడ్డారు. ఈ ఘటన భాష్యంగార్ల సన్నిధి మలుపు వద్ద ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీవారి సందర్శించడానికి తిరుపతి నుంచి తిరుమలకు బయలుదేరిన యాత్రికుల కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమై డ్రైవర్ కారును రోడ్డు పక్కన ఆపడంతో యాత్రికులు క్షేమంగా బయటపడ్డారు. అగ్నిమాపక శాఖకు ఘాట్ రోడ్డు సిబ్బంది సమాచారం అందజేశారు. అక్కడకు చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపు చేశారు.

చంద్రబాబు పుట్టిన రోజు వేడుకల్లో విషాదం

- గుండెపోటుతో టిడిపి యువ నేత మృతి

ప్రజాశక్తి - ఆలూరు (కర్నూలు జిల్లా)

సురేంద్ర నాయుడు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకల్లో విషాదం చోటుచేసుకుంది. పుట్టినరోజు వేడుకల్లో టిడిపి యువ నేత గుండెపోటుతో మృతి చెందిన సంఘటన కర్నూలు జిల్లా ఆలూరులో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చంద్రబాబు నాయుడు 75వ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జ్ బి.వీరభద్రగౌడ్ ఆధ్వర్యంలో స్థానిక బెల్లుగుండు ఆంజనేయ స్వామి విగ్రహం నుంచి టిడిపి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధికార ప్రతినిధి బి.సురేంద్ర నాయుడు (31) పాల్గొన్నారు. ర్యాలీ టిడిపి కార్యాలయానికి చేరుకోగానే సురేంద్ర నాయుడు తీవ్ర అస్వస్థతకు గురై ఒక్కసారిగా కుప్పకూలారు. ఆ పార్టీ కార్యకర్తలు వెంటనే ఆస్పత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. సురేంద్ర నాయుడు మృతి పట్ల టిడిపి ఇన్‌ఛార్జ్ బి.వీరభద్రగౌడ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్, జ్యోతి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మనేకుర్తి రాజశేఖర్ నివాళులర్పించి, బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సదస్సులో మాట్లాడుతున్న ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ చిష్టి

మైనార్టీలపై మోడీ చర్యలు కక్షపూరితం

- వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి
- ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ చిష్టి

ప్రజాశక్తి - ఆకివీడు (పశ్చిమగోదావరి జిల్లా)
దేశంలో మైనార్టీలపై మోడీ ప్రభుత్వం కక్షపూరిత చర్యలకు పాల్పడుతోందని ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ చిష్టి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్ట సవరణను వ్యతిరేకిస్తూ పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులోని షాదీఖానాలో సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం సదస్సు నిర్వహించారు. సిపిఎం ఏరియా కార్యదర్శి కె.తవిటినాయుడు అధ్యక్షతన జరిగిన సదస్సులో ముఖ్యఅతిథిగా చిష్టి హాజరై మాట్లాడారు. మానవ హక్కులను ఉల్లంఘించేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మైనార్టీలపై దాడులు చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. మత విశ్వాసాల ఆధారంగా రాజకీయాలు చేయడం తగదన్నారు. దేశంలో ఉన్న వక్ఫ్ ఆస్తులను కబ్జా చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఈ చట్ట సవరణకు పాల్పడిందని తెలిపారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ పరిరక్షణకు ప్రజలంతా ఐక్యం కావాలని కోరారు. 2025 వక్ఫ్ చట్ట సవరణను తక్షణమే కేంద్ర ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపి వెనక్కి తగ్గకుంటే దేశంలోని సెక్యులర్ శక్తులన్నీ పెద్దఎత్తున ఉద్యమిస్తాయని హెచ్చరించారు. ఈ సదస్సులో ఆకివీడు ఏరియా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ ఎమ్‌డి.మదని, ఎమ్‌డి.షాజాద్, ఎస్‌కె.వలీ, ఎస్‌కె.బాజీ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ చట్ట సవరణను వ్యతిరేకిస్తూ నిరసన
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని ముస్లిములు డిమాండ్ చేశారు. ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో ముస్లింలు నిరసన, శాంతియుత భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా పట్టణంలోని కబరస్తాన్ ఈద్గా మసీదు నుండి ప్రారంభమై ర్యాలీ గాంధీ సర్కిల్ వరకు సాగింది. జాతీయ జెండాలను చేతపట్టుకొని కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన వక్ఫ్ చట్ట సవరణను వెంటనే వెనక్కు తీసుకోవాలని నినదించారు. కర్నూలు నగరంలోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ చౌక్ బజార్ , వెంకయ్యపల్లి ఇందిరమ్మ కాలనీలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రజారోగ్యం బాధ్యత సర్కారుదే

- ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేయరాదు
- సదస్సులో వక్తలు

సభలో మాట్లాడుతున్న డాక్టర్ సమరం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో
ఆరోగ్యం పౌరుల ప్రాథమిక హక్కుగా ఉండాలని, ప్రజలకు ఆరోగ్యాన్ని అందించడం ప్రభుత్వ బాధ్యత అని వక్తలు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం అంటే ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పుకోవడమేనని అన్నారు. విజయవాడలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో 'ప్రజారోగ్య వేదిక, జన విజ్ఞాన వేదిక, ఎంబివికె సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య రంగం, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ, ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య బడ్జెట్ విశ్లేషణ' అంశాలపై ఆదివారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి రమణయ్య అధ్యక్షత వహించారు.
రిటైర్డు ఐఎఎస్ అధికారి పి.వి రమేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నా వైద్య రంగంలో మార్పులు కనిపించడం లేదని, ప్రభుత్వాలు తమ బాధ్యతల నుంచి పూర్తిగా తప్పుకుంటూ, ప్రైవేటు రంగానికి వైద్యాన్ని అప్పగించడం ఆందోళనకరమైన అంశమన్నారు. వైద్య రంగంలో కేరళ ఆదర్శవంతంగా ఉందని తెలిపారు. అక్కడ ఉచిత వైద్యం అందుబాటులో ఉందన్నారు. ప్రపంచంలో జర్మనీ ఈ అంశంలో ఇతర దేశాలకు ఆదర్శంగా ఉందని తెలిపారు. చిత్తూరులో ప్రభుత్వాస్పత్రిని అపోలో సంస్థకు బదలాయించడం, 10 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో నిర్వహించాలని నిర్ణయించడం, క్యాపిటేషన్ ఫీజులు పేరిట రూ.కోట్లు వసూలు చేసి అర్హతతో నిమిత్తం లేకుండా విద్యార్థులకు సీట్లు కేటాయించడం సరైంది కాదన్నారు. 70 శాతం వ్యాధులకు ఎలాంటి పరీక్షలు చేయకుండా సాధారణ మందులతో నయం చేయవచ్చని గుణాంకాలు చెబుతున్నట్లు తెలిపారు.
ప్రముఖ బడ్జెట్ విశ్లేషకులు డాక్టర్ డేవిడ్ సుధాకర్ మాట్లాడుతూ.. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ఆ రంగాలకు బడ్జెట్ కేటాయింపులు స్థూల జాతీయ ఉత్పత్తిలో కనీసం 6 శాతం ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించిందన్నారు. ఈ విషయంలో క్యూబా 12.64 శాతం, యునైటెడ్ కింగ్డమ్ 19.35 శాతం, జర్మనీ 10.27 శాతం, అమెరికా 9.6 శాతం, మన దేశంలో 1.9 శాతానికి మించి ఖర్చు చేయడం లేదన్నారు. దీన్ని 2.5 శాతానికి పెంచుతామని 2017లో విడుదల చేసిన జాతీయ ఆరోగ్య విధానంలో ప్రకటించినా ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో గత ఎనిమిదేళ్లలో ఆరోగ్య రంగానికి కేటాయింపులు రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 1.3 శాతానికి మించలేదని తెలిపారు. సిబ్బంది, ప్రత్యేక వైద్యుల కొరత, ఆస్పత్రుల్లో మౌలిక వసతులు, సదుపాయాల కొరత తీవ్రంగా ఉందన్నారు.
ప్రజారోగ్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి కామేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పిపిపి విధానాన్ని అమలు చేస్తే వైద్య రంగంలో ఉన్న రిజర్వేషన్లు సగానికి తగ్గిపోతాయని, పేద విద్యార్థులు వైద్యులయ్యే అవకాశం ఉండదన్నారు. దీంతో వైద్య రంగంలో సేవా దృక్పథం సన్నగిల్లి వ్యాపార దృక్పథం పెరుగుతుందని తెలిపారు. ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి రమణయ్య మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తెచ్చిన జిఓలు 107, 108 వల్ల పేదలకు అన్యాయం జరుగుతుందని, తాము అధికారంలోకి వస్తే ఆ జిఓలను రద్దు చేస్తామని టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిందన్నారు. అధికారం చేపట్టిన అనంతరం కళాశాలలనే ప్రైవేటుపరం చేయడం దారుణమని తెలిపారు. ఈ సదస్సులో ఐఎంఎ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సమరం, మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వి.రాంప్రసాద్, గుండె వైద్య నిపుణులు డాక్టర్ ఎ.పూర్ణానంద్, న్యాయవాది ఠాకూర్ యాదవ్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు, ఎంబివికె తరపున టి.క్రాంతి కిరణ్ ప్రసంగించారు.
రాష్ట్రంలో ఆరోగ్య భద్రత చట్టాన్ని అమల్లోకి తేవాలని, ఆరోగ్యం ప్రాథమిక హక్కుగా మార్చాలని, పిపిపి పేరుతో ప్రైవేటీకరణ చేసి ఆరోగ్య రంగాన్ని ధ్వంసం చేయబోతున్న తీరు మార్చుకోవాలని, ప్రభుత్వ ఆధ్వర్యంలోనే వైద్య కళాశాలలు నడపాలని తీర్మానాన్ని సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సదస్సులో ప్రజారోగ్య వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు పి.సాయి ప్రసాద్, ప్రముఖ వైద్య నిపుణులు మాకినేని కిరణ్, వైద్య విద్యార్థులు, వైద్య ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమాజాన్ని వెయ్యి కళ్లతో కనిపెట్టగలిగిన వాడే సిసలైన రచయిత. - శ్రీశ్రీ

గతించే నీడలు

చిమ్మచీకటిని చెరిపి
లోలో దారులు తొడిగే ధీర కల
శిఖరం సిగలో చంద్రరేఖ
కోట బురుజు మీద లీలగా
ఒకనాటి జెండా రెపరెపల గాలులు
ఆ శిథిల గోడల నీడల మగతల్లో
ఇప్పుడు వీరుల త్యాగాలు
నిద్రిస్తున్నాయి.

ఒక కత్తిని మరో ఖడ్గం బలికోరుతుంది
ఒక సింహాసన దేహం మరో ప్రాణాన్ని
తన ఒడిలోకి ఆహ్వానిస్తుంది
భావప్రాప్తికి మాత్రం కాలమే వీలునామా!

తాటాకుల తారీఖులు
రాతి రేఖలూ, రాయవాచకాలూ
పచ్చి కాన్పుల బొడ్డుకోతల
నెత్తుటి కందుని ముద్దాడిన
మరకల వణికే పెదాలను
బొమ్మ కట్టలేకపోయాయి..

గల్లా పెట్టె చేతిదే కథ నడిపే కళ!
చిల్లర చల్లుకుంటూ
యుద్ధం నడిపిన అలియరాముడు
మన ఆర్థిక చరిత్ర అధ్యాపకుడు!

జోరువానలో కారేకొట్టంలో
ముద్దముద్దగా ముడుచుకుపోయే
బీభత్సం లాంటిది యుద్ధం
భుజమిచ్చి నిలబెట్టిన
రాతికిందే చెలగి నలిగిపోయే
ఖడ్గాల కంటిచెమ్మ చరిత్ర!

– కొత్తపల్లి సురేశ్
94938 32470



రేపు

ఇప్పుడిక గాయాలు కాని
గాయాల ఆనవాళ్లు కానీ లేవు
నిన్నటి దాకా ప్రవహించిన
ఎర్ర ఎర్రని నదులు అసలు లేవు
నదుల్లోంచి.ఎగసిన సెగలు లేవు
వొడ్డెమ్మట వొళ్ళు జలదరిం చే
చావు కేకలు, అర్తనాదాల్లేవు
తెగిపోయిన శ్వాసల నిశ్శబ్దాలు తప్ప
మూగబోయిన పిల్లనగోవులు తప్ప
నిస్పృహల నిషాదాల తెగిన తీగలు తప్ప
విషాదాలు తప్ప మరేమీ లేని శూన్యం
వొక నిర్లిప్త భయద మౌన దృశ్యం
ఇప్పుడిక పచ్చటి పొలాలు కానీ
వెచ్చటి మమతల శిబిరాలు కానీ
నిలువెల్లా పలకరించే మధురానుభూతులు కానీ
వెన్నెల్లో తడిసిన అడవి కన్నెల నవ్వులు కానీ
బుడిబుడి నడకల నెమలి అందాలు కానీ
ఏ కాకి చావు తీరాలకో చేరుకున్న బొందెలు తప్ప
నరికేసిన అరటి బోదెల్లా పడిఉన్న దేహాలు తప్ప
నూకలు చెల్లిన తోటకూర కాడలు తప్ప
మంచు పొగల మధ్య కన్నీళ్లు.పెడుతున్న అడవి
కొంకి నక్కల సంచారంతో వల్లకాటి వాకిలైంది
నిక్షేపాల అన్వేషణలో మండుతున్న అడవి
మనిషి రుచి మరిగిన సింహ సంచారమైంది
మనుషులు మనుషులనే దున్నేస్తున్న కానల్లో
గిరిజనులు గోరీలై మొలుస్తున్న సందర్భం
మండుతున్న పిడికిలై లేగుస్తున్న జెండా
మోదుగు పూలు వర్షంలో తడుస్తున్న జ్వాల
రాలిపోయిన ఈ అడవి పూలే
రేపటి యుద్ధంలో మొలిచే ఆయుధాల.పంట!

– ఈత కోట సుబ్బారావు
80085 62742

ఎర్రసముద్ర ఉప్పెనై ...

ఆంబోతుల రంకెలతో అనునిత్యం అల్లాడిపోతున్న
తల్లులారా.. చెల్లెలారా !
పెత్తందారీ పెద్ద పులుల ముందు
బితుకు బితుకుమంటూ
బతుకు లీడుస్తున్న తండ్రులారా, తమ్ములారా!
అస్తిత్వ చైతన్యతో ఆయాసపడుతూ
పోరాడినంత కాలం
మనకు దక్కేదీ మన చేతికి చిక్కేదీ
సంక్షేమ పథకాల చిల్లర బిల్లలూ
చిల్లులు పడ్డ చట్టాలే!

వెల్లువెత్తిన వర్గ చైతన్యంతో
విరుచుకు పడండి .. !
శిరస్సున సూర్యబింబాన్నీ
చేతిలో పోరాట పతాకనీ
ఒడిసి పట్టుకొని ఉద్యమించండి...!
సమసమాజ రాజ్యపు
చిరకాల స్వప్నం సాకారమౌవుతుంది!

పాల రాతి మేడ మీదా
పూరి గుడిసె గోడ మీదా
సమానంగా వెన్నెల వెలుగుల్ని విరజిమ్మే
పున్నమి చంద్రుడు సొంతమౌతాడు!

నెమ్మదిగా నెమ్మ నెమ్మదిగా...
ఆ పాల రాతి మేడా ఈ పూరి గుడిసె గోడా
రెండూ అదృశ్యమై
బతుకు నిండా
సతత హరితారణ్యాలు పల్లవిస్తాయి!

రండి... తల్లులారా, చెల్లెలారా,
రండి... తండ్రులారా, తమ్ములారా...!
అస్తిత్వవాద ఆరల్నీ తెరల్నీ చీల్చుకొని
ఏకోన్ముఖ ఉప్పెనై విరుచుకుపడదాం !!

– పతివాడ నాస్తిక్
94417 24167

27న యోధ విజయోత్సవ సభ

ఈనెల 27వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం, ఐలమ్మ హాలులో భండారు విజయ అధ్యక్షతన యోధ కథల సంకలనం విజయోత్సవ సభ జరుగుతుంది. ఓల్గా, గిరిజ పైడిమర్రి తదితరులు పాల్గొంటారు. తరువాత ఎస్.ఆశాలత మకాన్ అధ్యక్షతన 'శ్రామిక మహిళ – అవగాహన సదస్సు జరుగుతుంది. ఓల్గా, డా. యు.వింధ్య, డా. బి.వి.విజయలక్ష్మి, వి. సంధ్య తదితరులు పాల్గొంటారు. వివిధ రంగాలనుంచి పలువురు మాట్లాడతారు.

పాలస్తీనా బాలల నెత్తుటి చారికలు రెండు నెలవంకలు

సమకాలీన సంఘటనలపైన కవులు ఎప్పటి కప్పుడు స్పందిస్తూ కవితలను రాస్తుండడం సహజం. సంఘటన తీవ్రతను బట్టి, సంఘటన స్థాయిని బట్టి ఒక్కోసారి ఈ స్పందన కేవలం ఒక రాష్ట్రానికో, భాషకో పరిమితం కావచ్చు. ప్రపంచ స్థాయిలో అందరినీ కదిలించే సంఘటనలు జరిగినప్పుడు ఈ స్పందన సహజంగానే జాతీయ స్థాయిలోనూ, అంతర్జాతీయ స్థాయిలోనూ వ్యక్తం కావచ్చు. అంతర్జాతీయంగా జరిగే ఇలాంటి సంఘటనలపై స్పందించే విషయంలో మిగతా భాషలవారితో పోల్చినప్పుడు మన తెలుగు కవులు ముందువరుసలో ఉంటున్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయెల్ సాగించిన అమానవీయ దాడులు సామాన్యులకు సైతం బాధ కలిగించాయి. ఈ దాడుల ద్వారా వేలమంది పసిపిల్లల ప్రాణాలను ఇజ్రాయెల్ పొట్టన బెట్టుకుంది. దీనిపై తీవ్రంగా చలించిపోయిన కెక్యూబ్ వర్మ పలు కవితల ద్వారా తన నిరసనను, ఆవేదనను వ్యక్తం చేశారు. ఇటీవలే తాను వెలువరించిన 'రెండు నెలవంకలు' కవితా సంపుటిలో సింహభాగం ఈ కవితలకు చోటు కల్పించారు. 'రెండు నెలవంకలు' కవితలో వర్మ ... అంతర్జాతీయంగా గాజాలోని పరిస్థితులతో ఇటు స్థానికంగా బస్తర్‌లో గత కొంతకాలంగా నక్సల్స్ ఏరివేత పేరుతో సాగిస్తున్న వేట కారణంగా ఆదివాసీ జీవితాల్లో నెలకొన్న అల్లకల్లోల పరిస్థితులతో అన్వయించి చెబుతూ 'రెండు నెలవంకలు' కవితను రచించాడు.

రఫా నగరంలోని శరణార్థుల శిబిరంపై ఇజ్రాయెల్ చేసిన దాడి సందర్భంగా జరిగిన విధ్వంసాన్ని వర్ణిస్తూ... ః

'రఫా గుడారాలు ఛిద్రమవుతూ
పిల్లల దేహాలు ముక్కలవుతూ
శత్రువు వేసిన బాంబు కూడా
నెత్తుటి కన్నీటి చుక్క విడుస్తున్నది'... అంటూ

ప్రారంభించడం ద్వారా కవిత ప్రారంభంలోనే అక్కడి భయానక పరిస్థితులను పాఠకుల ముందుంచుతాడు. అంతేకాదు; 'శత్రువు వేసిన బాంబు కూడా కన్నీటి చుక్క విడుస్తున్నది' అనడం ద్వారా శత్రుదేశపు క్రౌర్యం బాంబు కంటే ప్రమాదకరమైనదిగానూ, భయంకరమైనదిగానూ కవి సరిపోల్చి చెబుతాడు. గాజాలో జరుగుతున్న యుద్ధ విధ్వంసంతో ఇక్కడ స్థానికంగానూ బస్తర్ అడవుల్లో ఆదివాసీ గూడేలపై జరుగుతున్న హత్యాచారకాండను ఇదే కవితలో వర్మ పోల్చి చెప్పడం ద్వారా అంతర్జాతీయ దౌష్ట్యాలపై స్పందిస్తూ స్థానికంగా జరిగే దౌర్జన్యాలనూ, ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘనలనూ ఖండించ కుండా మిన్నకుండా వుండిపోతున్న కొందరు మేధావులకు పాలస్తీనా జరిగినదానికీ, బస్తర్‌లో జరుగుతున్న దానికీ మానవ హక్కుల హననం విషయంలో పెద్ద తేడా ఏమీ లేదని కుండబద్దలు కొట్టి చెబుతాడు.

'పాలస్తీనా, బస్తర్ రెండూ
నెత్తుటి ఆకాశంలో/ వెలసిన నెలవంకలు' అని

చెప్పడం ద్వారా ఇక్కడ రాజ్యం ఆదివాసీలపై కనబరుస్తున్న దౌష్ట్యం ఒక శత్రు దేశం గాజాపై సాగిస్తున్న భయానక దాడులను తలపించేదిగా వున్నదని చెప్పకనే చెబుతాడు. ఇంత జరుగు తున్నా... 'నోళ్ళు మెదపని మేధావులు

దేనికీ కదలబారని విశ్వవిద్యాలయాలు
నేరాలను చూస్తూ మౌనంగా వుండి
రాతి బొమ్మలైన దేశమిది' అంటూ

మేధావులూ, విద్యాలయాల నిష్క్రియాపరత్వాన్ని నిందిస్తాడు.

'మీ ఆశల విత్తులునాటిన ఈ భూమి
మీ కలల ఫలాలను తప్పక పుష్పిస్తుంది.'

అంటూ కవి ఇరు ప్రాంతాలలోనూ నేలకొరిగిన అమరులకు జోహార్లర్పిస్తూ అక్కడ ప్రస్తుతం వుంటున్న బాధితులకు ఒక భరోసా వాక్యం చెబుతాడు. పిల్లలూ దేవుడూ ఒకటేనంటారు. అలాంటి పిల్లల ముఖంలో ఆనందమూ, ప్రశాంతతా తొణికిసలాడడం సహజం. కానీ గాజాలో పరిస్థితి దీనికి పూర్తిగా భిన్నంగా వుంది. ఈ పరిస్థితిని వివరిస్తూ 'దేవుడి ముఖం' అనే కవిత ఈ సంపుటిలో వుంది.

'దేవుడి ఒట్టిపోయిన ముఖాన్ని
చూడాలని వుందా?
గాజా పసిపిల్లల ముఖంలోకి తొంగిచూడు.'

అంటూ ఒక శక్తివంతమైన వాక్యంతో ఈ కవిత ప్రారంభమవుతుంది. ప్రారంభ వాక్యాలే కవితా వస్తువును పాఠకులకు తేటతెల్లం చేయడంతో



బాటు దానిపట్ల అతనిలో ఆసక్తిని కలిగించి కవితలోకి లాక్కెళతాయి.

'పాలిపోయిన చందమామల్ని
చూడాలనివుందా?
బాంబుల ధూళి కమ్మిన
గాజా పసిపిల్లల/ కనులలోయలోకి తొంగి చూడు'

అని చెప్పడం ద్వారా చుట్టూ బాంబుల మోతల మధ్య ఎప్పుడేం జరుగుతుందో తెలియని భయానక పరిస్థితుల నడుమ బాలలు ఎదుర్కొం టున్న అవస్థలను దృశ్యీకరిస్తాడు కవి.

పాలస్తీనాపై ఇజ్రాయెల్ జరిపిన బాంబు దాడుల్లో ఆమధ్య అమర్ అనే బాలుని మరణం మీడియా ద్వారా చూసినవారందరినీ ఎంతగానో కదిలించింది. దీనికి స్పందనగా వర్మ 'దుఃఖపు దువా' అనే కవితను రచించారు. అమర్ మరణానికి కన్నీరుమున్నీరయిన అతని తండ్రి స్పందనగా వర్మ ఈ కవితను మలిచారు. ఇంతటి శోకాన్ని మూట కట్టుకుంటున్న ఈ యుద్ధాన్ని ఆపలేని ఆ దేవుని అశక్తతను ఆ తండ్రి నిందిస్తూ ...

'దేవుడా ఈ యుద్ధాన్ని/ ఆపలేని నీ నిస్సహాయతకు/ నా దుఃఖపు దువా ఆక్రందన / వినబడుతోందా?' అంటూ సూటిగా నిలదీస్తాడు.

రంజాన్ ఉపవాసం చేస్తున్న తన చేతుల్లో కొడుకు శవాన్ని చూసి తల్లడిల్లిపోతూ...

'ప్రార్థించే చేతులకు కొడుకు నిర్జీవ దేహాన్ని ఇచ్చే దేవుడికి/ ఉపవాసాలెందుకు?' అని ప్రశ్నిస్తూనే... 'అయినా నువ్వన్నది నా భ్రమే కదా? అమర్ నిజం కదా?' అంటూ మరణించిన తన కుమారుణ్ణి చూసి రోదిస్తాడు ఆ తండ్రి. ఒక కవి గానీ, రచయిత గానీ తాను రాస్తున్న సంఘటనలతో మమేకం అవుతూనే అక్కడి పరిణామాలను తన దృష్టిలోంచి రచనలు చేస్తేనే అవి సజీవంగా నిలుస్తాయి. అలాగే రచనలలో తాము సృష్టించిన పాత్రలలో పరకాయ ప్రవేశం చేస్తూ వాక్యాలకు ప్రాణం పోస్తేనే ఆ రచన పది కాలాల పాటు నిలుస్తుంది. 'దుఃఖపు దువా' అనే ఈ కవితలో మరణించిన బిడ్డను ఒడిలో పెట్టుకొని విలపిస్తున్న ఆ తండ్రి చేత వర్మ పలికించిన వాక్యాలు చదివండి. ఉపవాస దీక్షలోనే మరణిం చిన తన కుమారుని ఆకలి సంగతి గుర్తొచ్చిన ఆ తండ్రి...

'పసిపిల్లాడు అమర్/ నీ వద్దకు చేరితే
ఓ ముద్ద హలీమ్ తినిపించు' అంటూ దేవుణ్ణి

వేడుకోవడం పాఠకులను కదిలిస్తుంది. ఈ కవితను అమర్ తండ్రి చేత దేవుని ఉద్దేశించి మాట్లాడించడం ద్వారా పాఠకులలో తాను ఆశించిన సహానుభూతిని వర్మ పూర్తిగా సాధించ గలిగాడు. వర్మ కవిగా పరిణతి చెందినవాడు. చెప్పదలుచుకున్న విషయాన్ని సూటిగా చెబు తాడు. కవిత్వంలో ఎక్కడా సంక్లిష్టతకు చోటుండ దు. అస్పష్టత ఆనవాళ్ళు అసలే కనిపించవు.

'గాజా నవ్వుతోంది' అనే కవితనే చూడండి.

'ఇంకా ఏం మిగులుందని
ఇక్కడ జరగాల్సిన ఆక్రమణ అంతా చేసి
పసిపాపలను, స్త్రీలను చంపుకుంటూ పోయి
ఆసుపత్రులు, పాఠశాలలు లేకుండా చేసి
మిగిలి వున్నవాళ్ళను
అవిటివాళ్ళను చేసి
ఇప్పుడు నువ్ సీజ్ ఫైర్ అంటే
గాజా ఇంత దుఃఖంలోనూ నవ్వుతోంది.'

అంటూ సామ్రాజ్యవాద దేశాల అమానవీయతను ఎండగడతాడు. మరోపక్క ఇదంతా తాత్కాలికమే నని చెబుతూ...

'అమ్ముకున్న ఆయుధాల బేహారులకిది
కొంత మార్కెట్ విరామం కావచ్చు' అంటూ

పాలస్తీనాలోని బాధితులను అప్రమత్తం చేస్తాడు.

వర్మ కవిత్వంలో మనల్ని ఆకర్షించే మరో అంశం శిల్పం. సాధారణంగా సామాజిక అంశాల పైనా, వర్తమాన సంఘటనలపైన ఎప్పటికప్పుడు రాసే కవిత్వంలో చాలామటుకు విషయాన్ని వెల్లడిచేయాలన్న ఆవేశం తప్ప శిల్పం కనిపించదు. కానీ వర్మ కవితలను ప్రతి కవితా దేనికదే చక్కటి శిల్పం కలిగివుంటుంది. సాధారణమైన మాటలు, చిన్న చిన్న వాక్యాలతో తాను చెప్పదలుచుకున్న దానిని పాఠకులలో ఆలోచన రేకెత్తించే విధంగా చెప్పడం వర్మ రచనల్లో కనిపించే మంచి గుణం.

ప్రపంచాన్ని కుదిపేసే దుశ్చర్యలకు ఏ దేశం ఒడిగట్టినా ప్రతి దేశమూ నిర్ద్వందంగా ఖండించా ల్సిందే. ఇలాంటి విషాదాలు మానవ చరిత్రను వెంటాడుతాయి. బాలలపైన ప్రేమ, వారి హక్కులకు భంగం కలగకూడదనే తపన వున్న వర్మలాంటి కవులకు పాలస్తీనాలో జరిగిన ఈ విషాదం ఎంతకూ మరపునకు రావు. గుండెలోతు ల్లోని తన బాధను తాను రాసిన 'మరల మరల అదే వాక్యం' అనే కవిత ద్వారా మనతో పంచుకుంటాడు.

'నాకెందుకో నా చెవులలో
ఆ పసిపాపల రోదనలు
తప్ప ఏమీ వినిపించవు'
'ఎన్నిసార్లు రాసినా/ నీ దుఃఖవాక్యమే
మరల మరల వెంటాడుతోంది' అంటూ

తల్లడిల్లి పోతాడు. ఒక కవి బాధితుల పక్షాన తన కవిత్వాన్ని నిలబెట్టాలంటే సహానుభూతి అనేది చాలా ముఖ్యం. కవితావస్తువు ఏదయినా సహానుభూతి, సంవేదనలు వర్మ రాసిన ప్రతీ కవితలోనూ మనకు కనిపిస్తాయి. రేపటి ప్రపంచ నిర్మాతలయిన పిల్లల ప్రాణాలను పసిప్రాయం లోనే చిదిమేస్తున్న ఒక భయంకరమైన సంఘటనలు మన కళ్ళముందే జరుగుతుంటే ఒక కవిగా ఎంతో నిజాయితీతో కవిత్వీకరించి చదివిన ప్రతి ఒక్కరిలోనూ ఆలోచన రేకెత్తించగలగడంలో వర్మ ఈ కవితా సంపుటి ద్వారా అనుకున్న లక్ష్యాన్ని సాధించగలిగాడు.

– పక్కి రవీంద్రనాథ్
94403 64486

ఆ మహానుభావులను విస్మరించటం తగదు

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రముఖుల జయంతి, వర్ధంతి సభలు అధికారికంగా నిర్వహించేందుకు ఒక జాబితా విడుదల చేసింది. ఈ జాబితాలో ఆంధ్రదేశంలో సంఘసంస్కరణ ఉద్యమాన్ని ప్రారంభించిన కందుకూరి వీరేశలింగం, ఆధునిక భాషా విప్లవానికి పునాదులు వేసిన గిడుగు రామ్మూర్తి పంతులు, దళిత సాహిత్య పితామహుడు, కవికోకిల గుర్రం జాషువాల పేర్లు లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగించింది. దేశమంటే మట్టికాదని, దేశమంటే మనుషులేనని చాటి చెప్పిన గురజాడ అప్పారావు పేరు లేకపోవడం అత్యంత విచారకరం. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే కవుల జాబితాలో కందుకూరి వీరేశలింగం, గిడుగు రామ్మూర్తి పంతులు, గురజాడ అప్పారావు, గుర్రం జాషువాల పేర్లు అధికారిక కార్యక్రమాల జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి ప్రభుత్వం చేసే అధికారిక కార్యక్రమాల జాబితాలో కందుకూరి వీరేశలింగం, గిడుగు రామ్మూర్తి, గుర్రం జాషువా, గురజాడ అప్పారావుల పేర్లు చేరుస్తూ వెంటనే ప్రకటన జారీ చేయాలి. అలా జారీ చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా కవులను, రచయితలను, వివిధ సాహిత్య సంఘాలను కూడగట్టి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపట్టాలని భావిస్తున్నాం.

– కెంగార మోహన్, కె.సత్యరంజన్, సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు

మహిళా ప్రతిభా పురస్కారానికి గజళ్ళ పుస్తకాలకు ఆహ్వానం

తెలుగు సాహితీవనం మహిళా ప్రతిభా పురస్కారం–2025 ఈ సంవత్సరం గజల్ ప్రక్రియకు అందజేయాలని నిర్ణయించాం. ఎంపిక కోసం 2022 - 24 మధ్య గజల్ కవయిత్రులు ఆవిష్కరించిన గజళ్ళ సంపుటాలు 3 ప్రతులను ఈ కింది చిరునామాకు 10.05.2025లోగా పంపగోరుతున్నాం. ఆ పుస్తకాలు కవయిత్రులకు తిరిగి పంపబడవు. విజేతగా నిలిచిన వారు జులైలో హైదరాబాద్‌లో జరగబోయే తెలుగు సాహితీవనం 8వ వార్షికోత్సవంలో తప్పనిసరిగా పాల్గొని, రూ.5,000 నగదు, షీల్డుతో పురస్కారం అందుకోవాలి. పుస్తకాలు పంపాల్సిన చిరునామా : బి.సుమన జయంతి, డాటరాఫ్ బిఎ సైమన్, పాత పోస్టాఫీసు దగ్గర, ఎగువ గడ్డ, పెనుకొండ- 515110, శ్రీ సత్యసాయి జిల్లా, ఎపి. మొబైల్ : 89196 96972.

– శాంతికృష్ణ, తెలుగు సాహితీవనం, 95022 36670

నవ మల్లెతీగ కథాసౌరభం

'నవ మల్లెతీగ' సాహిత్య మాసపత్రిక ఏప్రిల్ 2025 సంచికను 'కథల ప్రత్యేక సంచిక'గా వెలువరించడం సాహితీ ప్రేమిలందరికీ ఒక అపూర్వ కానుక. ఈ సంచికలోని కథలన్నీ జనజీవన స్రవంతి ప్రతిబింబాలుగా అలరిస్తాయి. మనిషి నిత్యం అనుభవించే బాధలు, కష్టాలు, నష్టాలు, సంతోషాలు, విజయాలు, అపజయాలు, ఓటమిలు, తప్పిదాలు, ఆసూయాద్వేషాలు, మోసాలు, వక్రబుద్ధులు... ఒక్కటేమిటి సమస్త మానవ నైజాలతో నిప్పుల కొలిమి మీద సానబెట్టిన ఉత్తమ కథల సముదాయం ఈ కథల సంచిక.

ఏ మనిషి జీవితమైనా అందమైన గాజు బొమ్మలాంటిదే. తన తప్పిదాల వల్ల ఆ గాజుబొమ్మ చేజారితే, మళ్లీ తిరిగి పొందటానికి వీల్లేకుండా ముక్కలవుతుంది. హైమవతీ సత్య గారి 'చేజారితే' కథ చదివాక ఒక వేడి శ్వాస మనలోనుంచి బయటికి వస్తుంది. దానివెంటే జీవితం పట్ల అవసరమైన హెచ్చరికలు, మన తలరాతలతో స్నేహం చేయటానికి సిద్ధపడతాయి. హైదరాబాదులోని ఒక అందమైన ఓ కాంప్లెక్స్‌లోకి తీసికెళ్తుంది ఏ.వి.బి.ఎస్. ఆనంద్ గారి 'కాఫీ విత్ లవ్' కథ. ఇందులో కథనం కొత్తగా ఉంది. పాత్రల మనస్తత్వాలు పాఠకుల అంచనాలకు అందకుండా కొనసాగడం విశేషం. ప్రతి మనిషి తన బతుకును ఎలా చదివి, ఉత్తీర్ణులు కావాలో, పాఠకులను విద్యార్థుల్లా మార్చి బోధించిన కథ విహారి గారి 'బతుకు చదువు'. 'నేనిప్పుడు మాట్లాడటం నేర్చుకున్నాను...' అన్న వాక్యంతో ఈ కథ ముగుస్తుంది. శ్రీ కంఠస్ఫూర్తి గారి 'హింసాత్మకం' కథలో హింస వికృత రూపాల భయంకర స్వరూపాలను దృశ్యమానం చేసిన తీరు అభినందనీయం.

రసరాజు గారి 'దేవుణ్ని దీవించిన పూజారి' కథ, శీర్షికే చాలా ఆసక్తికరంగా వుంది. కథలోని విషయం ఇంకా వైవిధ్యంగా వుండటమే కాదు, ఒక మనిషి త్యాగగుణం ఎంత గొప్పదో వివరిస్తూ, చివరికి ఆ యువ త్యాగధనుడి పాదాలు కందిపోకుండా రాముడే తన అరచేతుల్ని ఆ పాదాల కింద ఉంచటానికి సిద్ధపడ్డ ఆ సన్నివేశం, కథను అద్వితీయ స్థాయికి చేర్చింది. జాన్సన్ చోరగుడి గారి 'క్రాస్ రోడ్స్' కథ ఎత్తుగడలోనూ, నడకలోనూ, ముగింపులోనూ రచయిత అపారమైన సాహిత్య అనుభవ ముద్రను చూపిస్తోంది. పి.చంద్రశేఖర ఆజాద్ గారి 'అంతులేని కథ' కరోనా నేపథ్యాన్ని గుర్తు చేస్తూ, మనుషులు మరచిపోతున్న మానవతా విలువలను మరోసారి తెరమీదికి తెచ్చిన ప్రయత్నం అపూర్వంగా వుంది. సలీం గారి 'గీతాబాయి' కథ, కథలా వుండదు, ఒక సజీవ జీవితాన్ని మనముందు హాజరుపరచినట్లుగా వుంటుంది. సమ్మెట ఉమాదేవి గారి 'జిట్టి' కథలో ఒక అద్భుత కుటుంబ వాతావరణం మనల్ని సాదరంగా ఆహ్వానిస్తోంది.

'పెద్ద బాలశిక్ష' పేరుతో డా.వల్లూరి రామారావు అందించిన కథలో మనుషుల మనస్తత్వాల చిత్రీకరణ ఒక రంగుల చిత్రంలా కొనసాగింది. ఒక జ్ఞాపకంగా మిగిలిపోయే సుగుణ, శ్రీదేవి, సుగుణరావు పాత్రలు, ఈ కథావేదికగా అందించిన భావోద్వేగాలు, ఎందుకో మనల్ని కూడా వాటికి దగ్గరగా పరిగెత్తేలా చేస్తున్నాయి. చాందస్తపు పిట్టల్ని పారదోలితే, మానవత్వం కొత్త రెక్కలతో ఎగురుతుందన్న సత్యాన్ని, అక్షరాలతో అభిషేకం చేసిన కథ రావుల కిరణ్మయి గారి 'బరాతు' కథ. ఇందులో కథా, కథనం యావత్తు తెలంగాణ మాండలికంలో సాగాయి. పక్షికి హృదయం వుంటుంది. ఆ హృదయం ఎలా వుంటుందో వివరించే బి.ప్రసాదమూర్తి గారి కథ, ఒక మిత్రుడిలా మనలో కలిసిపోతుంది. పెంచుకున్న ఆశలు తన రెక్కలతో ఎక్కడికో ఎగిరిపోతే, నేలమీద మిగిలిన పక్షి కార్చిన కన్నీరు, మన కనురెప్పల మధ్య కదలాడటం, ఈ కథలో అనేక అంతర్లీన విషయాలకు కథనం దర్పణం పడుతోంది. 'దేశమంటే మనుషులోయ్' మరోసారి గురజాడ గీతాన్ని గుర్తుచేశారు డా.సుగుణరావు గారు. విదేశాల్లో ఉద్యోగాలు చేసుకుంటున్న దంపతుల సమస్యల నేపథ్యంలో, ఒక దేశ అస్తిత్వాన్ని ఒక తండ్రి పాత్ర ద్వారా అందించిన విధానం బాగుంది. 'దేశమంటే మనుషులోయ్' అన్న మాటకు అంకితమయ్యే క్షణాలను సొంతం చేసుకోమని ప్రబోధిస్తుంది ఈ కథ.

ఈ కథల సంచికలోని ప్రతి కథా వైవిధ్యంగానే వుంది. ఇందులో దాదాపు 40 కథలున్నాయి. పాఠకుల అభిరుచికి అనుగుణంగా రూపొందించిన 'కథల ప్రత్యేక సంచిక' కథాభిమానులను తప్పక అలరిస్తుంది. కాపీల కోసం 92464 15150 నెంబరులో సంప్రదించవచ్చు.

– డాక్టర్ కె.జి.వేణు
98480 70084

'ద్వారబంధాల..'కు బహుమతుల పంట

పీఎంకేఎం ఫైన్ ఆర్ట్స్, ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర వాణిజ్య మండలి సంయుక్త ఆధ్వర్యంలో ఏప్రిల్ 16, 17, 18 తేదీల్లో విజయవాడ, జింఖానా గ్రౌండ్స్‌లోని కందుకూరి కళా మండపంలో (జాతీయ స్థాయి) నాటికల పోటీలు జరిగాయి. విభిన్న ఇతివృత్తాల ఎనిమిది నాటికలను ప్రదర్శింపజేశారు. సమాజాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో స్క్రూటినీ చూడకుండానే ప్రదర్శనకు అవకాశం కల్పించామని పీఎంకేఎం అధ్యక్షుడు పి.వెంకట రమణ పేర్కొన్నారు. పోటీ అన్నప్పుడు అన్నీ నాణ్యమైన ప్రదర్శనలనే ఆశిస్తారు ప్రేక్షకులు. పర్వాలేదు.. ఎక్కువ ప్రదర్శనలు బాగానే ఉన్నాయి. అయితే కనీసం రెండు మూడు ప్రదర్శనలనైనా మారిస్తే బాగుండేదని పలువురు భావించారు. ఇంకా కనీసం మూడు చోట్ల పరిషత్తులు జరిపి– ఈ ఏడాది ఆయా ప్రాంతాల్లో తాము నిర్వహించిన పరిషత్తులన్నింట్లో విజేత టీములతో.. '26 జనవరిలో తిరుపతిలో నిర్వహించే ఫైనల్ పరిషత్తులో ఉత్తమ ప్రదర్శనకు రూ.లక్ష ఇస్తామని వెంకట రమణ తెలిపారు. ప్రదర్శన పారితోషికంగా ఒక్కో నాటికకు రూ. 18 వేలు చొప్పున అందజేశారు.

ప్రదర్శనల సంక్షిప్త పరామర్శ

ద్వారబంధాల చంద్రయ్య : బ్రిటీష్ పాలకులకు పక్కలో బల్లెమైన మన్యం రంప విప్లవ వీరుడు ద్వారబంధాల చంద్రయ్య ఉత్తేజకర, స్ఫూర్తిదాయక పోరాట గాథను కృష్ణ ఆర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్, గుడివాడ కళాకారులు అద్భుతంగా, శక్తిమంతంగా ఊపిరి సలపనీయని తీరులో చకచకా ప్రదర్శించారు. పది పన్నెండు మంది బాలలు సహా 30 మంది నటులతో... వేదిక మీద మూడు వేదికలపై నిబద్ధతతో ఆడారు. పి.వి.సత్యనారాయణ రచన. ప్రదర్శన, దర్శకత్వం (కృష్ణ హితేష్), నటుడు (చంద్రయ్య పాత్రధారి ఆర్.వి.ఎల్.నరసింహారావు), క్యారెక్టర్ ఆర్టిస్ట్ (కరణం పాత్రధారి ప్రసాద్)తో పాటు రంగాలంకరణ, మేకప్, సంగీతం, లైటింగ్ విభాగాల్లో మొత్తం ఏడు ఉత్తమ బహుమతులు సాధించిన నాటిక.

అమ్మ చెక్కిన బొమ్మ : ఓ ట్రాన్స్ జండర్ వాస్తవ విజయ గాథ నాటిక ఇతివృత్తం. టైటిల్‌కు అచ్చుగుద్దినట్లు అమరిన కథా గమనం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ప్రధాన పాత్ర పోషించి ఉత్తమ నటి– మానవీయ కోణాన్ని హత్తుకునేలా ఆవిష్కరించి ఉత్తమ రచన బహుమతులు సాధించిన జ్యోతిరాజ్ భీశెట్టి రచనను డా.వెంకట్ గోవాడ అద్భుత దర్శకత్వంలో గోవాడ క్రియేషన్స్, హైదరాబాద్ కళాకారులు ద్వితీయ ఉత్తమ ప్రదర్శన బహుమతిని సాధించుకున్నారు. ఎన్నో అవమానాల్ని అధిగమించి, ఉన్నత చదువులు చదివి, ప్రస్తుతం మంచి స్థాయిలో ఉన్న ట్రాన్స్‌జండర్ హర్షిణి తొలిసారి నటించి పాత్రోచితంగా మెప్పించడం హైలైట్. స్టేజ్ డివిజన్, సెట్ నప్పాయి. పలు పరిషత్తుల్లో ఉత్తమ నటుడిగా ఎంపికైన గోవాడ ఇందులో నటించకుండా అంతకు మించిన బ్యాగ్రౌండ్ బాధ్యతతో ప్రదర్శన రక్తిగట్టడంలో కీలక భూమిక పోషించారు. యుక్త వయసులోకి ప్రవేశించే ముందు కలిగే శారీరక, మానసిక మార్పులను అద్భుతంగా పండించిన శశి పాత్రధారి గణేష్ కుమార్‌కు ఉత్తమ బాల నటుడి బహుమతి కూడా దక్కింది. మోసకారి పాత్రధారి నటనలో మరింత పర్ఫెక్షన్ అవసరం.

శిథిలజీవి : అప్పుల ఊబి నుంచి బయటపడేందుకు ఉద్యోగానికి గల్ఫ్ వెళ్లి అక్కడ అగ్నిప్రమాదంలో మృతి చెందిన భార్యను నేరుగా శ్మశానానికి చేర్చగా– ఆఖరి చూపు కోసం అర్ధరాత్రి సమాధిని తవ్విన శిథిలజీవి.. ఓ భర్త వ్యధాభరిత దయనీయ కథ ఇది. తూ.గో. జిల్లాలో జరిగిన యథార్థ ఘటన ఆధారంగా రావి నాగేశ్వరరావు రచించగా, నటరాజ డ్రమెటిక్ అసోసియేషన్, పెందుర్తి (విశాఖ) కళాకారులు పిళ్లా సన్యాసిరావు దర్శకత్వంలో ప్రదర్శించి తృతీయ ఉత్తమ ప్రదర్శన బహుమతి సాధించుకున్నారు.

ద్వారబంధాల చంద్రయ్య నాటికలో ఒక సన్నివేశం

తనను తానే మర్చిపోయేంతటి భయంకరమైన మతిమరుపు (ఆల్జీమర్స్) వ్యాధి తుది దశలో ఉన్న తండ్రిని కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన అనివార్య పరిస్థితిలో– భర్త తోడి బంగరు భవిష్యత్తును సైతం తోసిరాజన్న తనయ గాథే 'దేవరాగం' నాటిక. సౌజన్య కళా స్రవంతి, ఉత్తరాంధ్ర కళాకారులు మెప్పించారు. రచన, దర్శకత్వం కేకేఎల్ స్వామి. వీడియో కాల్‌లో యువకుడు పోర్షన్ చూసి చదవడం.. ప్రదర్శన స్థాయిని దించింది. మతిమరుపు రోగి పాత్రధారి 'మూడ్ కంటిన్యూటీ' సూపర్.

మోచేతి కంకణాలు : నీతి నిజాయితీని నమ్ముకునే వయసు మీరిన భర్తకూ; అవినీతితోనైనా ఆడంబరంగా బతకాలనుకునే భార్యకూ నిత్య ఘర్షణ ప్రధాన సారాంశం. కే.శే.పల్లేటి కులశేఖర్ రచనను టి.సురేష్‌బాబు దర్శకత్వంలో క్రాంతి ఆర్ట్ థియేటర్స్, నెల్లూరు కళాకారులు ప్రదర్శించారు. ఇందులో జ్యోతిరాణి 'సహజ నటి' బహుమతి దక్కించుకున్నారు. ఆమె డైలాగుల్లో భర్తను చంపేస్తానని వెంట వెంటనే రెండు మూడు సార్లు రావడం ఎబ్బెట్టనిపించింది. ఆస్తుల డాక్యుమెంట్లు చించేయడంతోనే అక్కడి సమస్యకు పరిష్కారమన్నట్టు చూపడం సాధారణ తర్కానికి నిలవదు.

గంజాయి ఇత్యాది మాదకద్రవ్యాల విష వలయం నుంచి యువతకు 'విముక్తి' కలిగించాలన్న కాన్సెప్ట్ హర్షణీయమే. ఉషోదయా కళానికేతన్, కట్రపాడు కళాకారులు ప్రదర్శించారు. రచన, దర్శకత్వం చెరుకూరి సాంబశివరావు. మనస్సాక్షి : హర్ష క్రియేషన్స్, విజయవాడ కళాకారులు ప్రదర్శించిన ఈ నాటికను కే.శే.బ్రహ్మానందం రచించగా విలన్ పాత్రకు బహుమతి సాధించిన కత్తి శ్యామ్ దర్శకత్వం వహించారు. మరీ అంతొద్దు : భాస్కరచన్ద్ర పేరున్న రచయితే.. నడింపల్లి వెంకటేశ్వరరావు కూడా నిరూపిత నటుడే, దర్శకుడే. అయినా నాటిక ఏమాత్రం పండకపోవడానికి మైకులను సక్రమంగా వినియోగించుకోలేకపోవడం ఓ ప్రధాన కారణం. ఎక్కువ డైలాగులు అర్థం కాలేదు. ఆరాధన ఆర్ట్స్, గుంటూరు కళాకారుల ఈ హాస్య నాటికను ప్రేక్షకులు ఎంజాయ్ చేయలేకపోయారు. పైగా పరిషత్ ప్రారంభ నాటిక. నిర్వహణపరంగా కందుకూరు కళా మండపంలో పరిషత్ నిర్వహించిన సందర్భాలు చాలా అరుదు. అందులో రీ సౌండ్ సమస్య ఇబ్బంది. అక్కడకూ కొంత సర్దుబాటు చేసినా కొన్ని నాటికల్లో (ముఖ్యంగా అరుపుల సందర్భాల్లో) సంభాషణల్లో స్పష్టత లోపించింది.

నిర్వాహకులు సమయపాలన పట్ల కనీస శ్రద్ధయినా చూపితే బాగుండేది. గంటకు పైగా ఆలస్యాన్నీ పదే పదే అసంబద్ధ ప్రస్తావనలనూ షెడ్యూల్లో లేని వ్యక్తిగత కార్యక్రమాలనూ భరించాల్సి రావడం బాధాకరమే. నాటకాన్ని బతికించాలి, నటుల్ని ప్రోత్సహించాలి అని తపన పడే నిర్వాహకులు మరిన్ని సానుకూల, ఆచరణ సాధ్య జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. ఈ పోటీలకు అనంత హృదయరాజ్ న్యాయనిర్ణేతగా వ్యవహరించారు.

– జి.వి.రంగారెడ్డి, నటుడు, విశ్లేషకుడు
99126 15747

ఒకే గుడి, ఒకే బావి, ఒకే శ్మశానం

- మరోసారి విషం కక్కిన మోహన్ భగవత్

అలీగఢ్ : రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ మరోసారి విషం కక్కారు. "ఒకే గుడి, ఒకే బావి, ఒకే శ్మశాన వాటిక" అనే సూత్రానికి దేశంలో ప్రజలు కట్టుబడి ఉండాలని మోహన్ భగవత్ ఆదివారం పిలుపునిచ్చారు. ఈ మూడు పాటిస్తూ సామాజిక సామరస్యానికి కృషి చేయాలని కోరారు. హిందువుల ఆచారాలనే దేశవ్యాప్తంగా ప్రజలు పాటించాలని పరోక్షంగా మోహన్ భగవత్ పిలుపునిచ్చారు. ఇప్పటికే ఆర్ఎస్ఎస్‌లు ఒకే దేశం-ఒకే ఎన్నికలు, ఒకే దేశం-ఒకే పౌరస్మృతి వంటి విధానాలను ప్రజలకు ముందుకు తెస్తున్న సంగతి తెలిసిందే. ఈ బాటలోనే మోహన్ భగవత్ ఈ తాజా వ్యాఖ్యలు కూడా చేశారు.

అలీగఢ్‌లో ఐదు రోజుల పర్యటనలో ఉన్న మోహన్ భగవత్ ఆదివారం ఇక్కడ జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హిందూ విలువల ప్రాముఖ్యతను చెప్పారు. "ప్రపంచవ్యాప్తంగా శాంతి సాధించడానికి ముందుగా.. భారత్ సామాజిక ఐక్యత సాధించడం కీలకం. హిందూ సమాజానికి పునాదిగా భావించే సంస్కారం (విలువలు), సంప్రదాయం, సాంస్కృతిక విలువలు, నైతిక సూత్రాల పేరుతో ఆ చీకటి లోయల లోతుల్లో పాతుకుపోయిన ఈ సమాజ ఆలోచన తీరును నిర్మూలించాలి. కుల భేదాలకు స్వస్తి పలకాలి" అని పిలుపునిచ్చారు. అలాగే, 'జాతీయవాదం, సామాజిక ఐక్యత పునాదులను మరింత బలోపేతం చేసేందుకు అన్ని పండుగలను సామూహికంగా నిర్వహించడం ఎంతో ముఖ్యం" అని పేర్కొన్నారు.

ఎర్రజెండాను ఎవరూ ఆపలేరు

(మొదటిపేజీ తరువాయి)

ఘటనతో లక్షలాది మంది న్యాయం కోసం రోడ్డెక్కారని గుర్తు చేశారు. మమతా బెనర్జీ ఆగడాలపై రోజు రోజుకు ప్రతిఘటన పెరిగిందని, ప్రజలు ఇళ్లల్లోంచి బయటకు వస్తున్నారని అన్నారు. బిజెపి, మమతా బెనర్జీ కలిసి రాష్ట్రంలో మత హింసకు పురికొల్పుతున్నారని, బహుళత్వంతో కూడిన బెంగాల్ వారసత్వానికే నష్టం జరుగుతోందని అన్నారు. టిఎంసి, బిజెపిలకు స్క్రిప్ట్ రాసే ఏకైక వ్యక్తి మోహన్ భగవత్ అని విమర్శించారు. ప్రతిపక్ష బిజెపి నాయకుడు టిఎంసితో పొత్తు పెట్టుకున్నాడని అన్నారు. "టిఎంసికి భయపడని వారిని, బిజెపి డబ్బు తీసుకోనివారందరికీ మేము పిలుపునిస్తున్నాం. మనమందరం రంగంలోకి దిగాలి. రైతుల సంక్షోభం, కార్మికుల హక్కులపై దాడులు, వ్యవసాయ కార్మికుల జీవనోపాధిపై దాడులు, మురికివాడల నివాసితులను ఖాళీ చేయించడం.. వంటి వాటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలాదే బాధ్యత. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు ఐక్యంగా ఉండాలి. ఎర్ర జెండా అండగా ఉంటుంది" అని అన్నారు.

"సిపిఎం పని అయిపోయిందని చెప్పేవారికి నేను ఒకటే చెప్పాలనుకుంటున్నాను. ఎర్ర జెండా పని అయిపోయిందనికుంటే ఆ పార్టీ నేతలపై ఎందుకు కేసులు పెడుతున్నారు? ఆ పార్టీ సభకు కార్యకర్తలు, ప్రజలు వస్తే ఎందుకు అడ్డంకులు సృష్టిస్తున్నారు?. ఎర్ర జెండా అయిపోయిందనేవారు, బెంగాల్ ప్రజలను రక్షించడానికి ఎర్ర జెండా మార్గం చూపిస్తుందని తెలుసుకోవాలి.

ఎర్ర జెండాను ఎవరూ ఆపలేరు. అది ఎప్పుడూ పేదలకు అండగానే ఉంటుంది" అని స్పష్టం చేశారు. అలాగే, 'విద్వేషపూరిత ప్రసంగం చేస్తున్న నాయకులపై పోలీసులు ఎందుకు కేసు పెట్టడం లేదు?' అని ప్రశ్నించారు. ప్రజా సమస్యల పరిష్కారాన్ని పట్టించుకోకుండా టిఎంసి, బిజెపిలు నువ్వు దొంగా అంటే, నువ్వు దొంగ అంటూ విమర్శలు చేసుకుంటున్నారని, రాష్ట్రంలో మార్పు జరగబోతుందని, అందుకు ఈ బ్రిగేడ్ ర్యాలీనే నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్ సేన్, రాష్ట్ర కార్యదర్శి అనాది సాహు, ఎఐకెఎస్ కార్యదర్శి అమల్ హల్దర్, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి నిరాప్ సర్దార్, వ్యవసాయ కార్మిక ఉద్యమ నాయకుడు బన్యా తుడు, స్లమ్ డెవలప్‌మెంట్ కమిటీ కార్యదర్శి సుఖరంజన్ డే తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు సుభాష్ ముఖర్జీ, కిసాన్‌సభ అధ్యక్షుడు బిప్లబ్ మజుందార్, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు తుషార్ ఘోష్, మురికివాడల ఉద్యమ నాయకుడు దేబాషిస్ చక్రవర్తి అధ్యక్షత వహించారు.

డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల

(మొదటిపేజీ తరువాయి)

అభ్యర్థులు కూడా ఫీజు కింద రూ.750లు చెల్లించాలని తెలిపింది. దరఖాస్తు చేసుకున్న ప్రతి పోస్టుకు రూ.750లు చొప్పున ఫీజు చెల్లించాలి. డిఎస్సి-2024కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మరలా దరఖాస్తు చేసుకోవాలని, ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. మే 30వ తేదిన అభ్యర్థుల హాల్ టిక్కెట్లు అందుబాటులోకి రానున్నాయి. పరీక్షలు ముగిసిన రెండో రోజు ప్రాథమిక 'కీ'ను పాఠశాల విద్యాశాఖ విడుదల చేస్తుంది. ఈ 'కీ'పై ఏడు రోజుల పాటు అభ్యంతరాలను స్వీకరించనుంది. అనంతరం వారం రోజుల తర్వాత తుది 'కీ'ని, మరలా మరో వారం తరువాత తుది ఫలితాలను విద్యాశాఖ విడుదల చేయనుంది.

వ్యాపార విస్తరణే లక్ష్యం

- మస్క్ భారత్ పర్యటన వెనుక అంతరార్థం అదే
- దేశీయ మార్కెట్‌లో ప్రవేశించనున్న టెస్లా కార్లు
- అదే బాటలో స్టార్‌లింక్ వెంచర్

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సన్నిహితుడు, ప్రభుత్వ సామర్థ్య విభాగం (డోగ్) అధిపతి ఎలన్ మస్క్ ఈ ఏడాదిలో మన దేశంలో పర్యటించబోతున్నారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ప్రకటించారు. టెస్లా, స్టార్‌లింక్, స్పేస్ఎక్స్, సామాజిక మాధ్యమం ఎక్స్ వంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థలకు ఆయన అధిపతి అన్న విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోడీతో ఫోన్‌లో సంభాషించిన అనంతరం మస్క్ తన భారత పర్యటనపై ప్రకటన చేశారు. సాంకేతిక పరిజ్ఞానంలో, ఆవిష్కరణలలో సహకారాన్ని, భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసికెళ్లాలని తాము కోరుకుంటున్నామని మోడీ తెలుపగా దానిపై మస్క్ స్పందిస్తూ 'ఈ సంవత్సరం చివరలో భారత్‌లో పర్యటించాలని భావిస్తున్నాను' అని చెప్పారు.

పర్యటన వెనుక ఆకాంక్షలు

మస్క్ భారత పర్యటనను కేవలం ఓ అత్యున్నత స్థాయి నాయకుడి రాకగానే చూడకూడదు. మస్క్ నేతృత్వంలోని టెస్లా సంస్థ విద్యుత్ రంగంపై ఆశలు పెట్టుకుంది. అలాగే స్టార్‌లింక్‌కు ఉపగ్రహ ఆకాంక్షలు ఉన్నాయి. కాబట్టి మస్క్ కేవలం ఓ స్నేహపూర్వక పర్యటన కోసమో లేదా అవకాశాలను అన్వేషించడం కోసమే భారత్ రావడం లేదు. ప్రపంచ సాంకేతికత, ఆవిష్కరణల వ్యవస్థలో భారత్ తన స్థానానికి మెరుగులు దిద్దుకుంటున్న సమయంలో ఆయన మన దేశానికి వస్తున్నారు. ట్రంప్ విధించిన సుంకాల భారాన్ని తగ్గించుకునేందుకు అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని భారత్ కోరుకుంటోంది. అదే సమయంలో మోడీ-మస్క్ మధ్య టెలిఫోన్ సంభాషణ జరిగింది. ప్రధాని మోడీ అమెరికాలో పర్యటించినప్పుడు మస్క్‌ను, ఆయన కుటుంబ సభ్యులను కలిశారు. అంతరిక్షం, సాంకేతికత, ఆవిష్కరణలు వంటి అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్నారు. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా ఆయన తన కుటుంబ సభ్యులతో సహా సోమవారం ప్రధానిని కలుస్తారు.

మార్కెట్‌లోకి రాబోతున్న టెస్లా

రాబోయే కొద్ది నెలల్లో ముంబయి సమీపంలోని ఓడరేవుకు టెస్లా వేలాది కార్లను రవాణా చేయబోతోంది. తద్వారా ఆ కంపెనీ భారత్‌లో అడుగు పెట్టబోతోంది. ఈ ఏడాది మూడో త్రైమాసికంలో (అక్టోబర్-డిసెంబర్) ముంబయి, ఢిల్లీ, బెంగళూరునగరాలలో కార్ల విక్రయాన్ని ప్రారంభించేందుకు టెస్లా సన్నాహాలు చేస్తోంది. ఢిల్లీ, ముంబయి నగరాలలో సిబ్బంది నియామకాన్ని కూడా ప్రారంభించింది. ప్రపంచంలో అత్యధిక జనాభా ఉన్న భారత్‌లో కార్లకు భారీ మార్కెట్ ఉంది. ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు కూడా పెరుగుతున్నాయి. గత ఏడాది దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు 20 లక్షలు దాటాయి. దీంతో మన మార్కెట్‌లో కాలు పెట్టాలని మస్క్ యోచిస్తున్నారు. అయితే ఇందుకు కొన్ని అవరోధాలు ఎదురవుతున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాల దిగుమతులపై దేశంలో 110 శాతం సుంకం వసూలు చేస్తున్నారు. దీనిని ట్రంప్‌తో పాటు మస్క్ కూడా విమర్శించారు. పన్నులు తగ్గించాలని, అదనపు లెవీలను తొలగించాలని టెస్లా పదే పదే కేంద్రాన్ని కోరుతోంది. ట్రంప్‌పై మస్క్ ప్రభావం అధికంగా ఉన్న నేపథ్యంలో ఆయన భారత పర్యటన, ఇక్కడి మార్కెట్‌పై ఉన్న ఆసక్తి ఇరు దేశాల మధ్య సుంకాలపై జరుగుతున్న చర్చలలో కీలకం కావచ్చు. మన దేశంలో ప్రవేశించేందుకు టెస్లా గతంలో రెండు సార్లు విఫల ప్రయత్నం చేసింది. ఇప్పుడు చేయబోయేది మూడో ప్రయత్నం.

స్టార్‌లింక్ సైతం...

మస్క్‌కి చెందిన ఉపగ్రహ ఇంటర్నెట్ వెంచర్ స్టార్‌లింక్ కూడా భారత్‌లో వ్యాపార విస్తరణకు ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగా టెలికం దిగ్గజ కంపెనీలైన రిలయన్స్ జియో, భారతి ఎయిర్‌టెల్‌తో మార్చిలో ఒప్పందం చేసుకుంది. మన దేశానికి స్టార్‌లింక్ వంటి వెంచర్ అవసరం ఉంది. అలాగే స్టార్‌లింక్‌కూ మన దేశం అవసరం ఉంది. టెలికం సేవలు అందుబాటులో లేని ప్రాంతాలకు హై-స్పీడ్ ఇంటర్నెట్‌ను అందించాలని స్టార్‌లింక్ లక్ష్యంగా పెట్టుకుంది. గ్రామీణ అనుసంధానాన్ని మెరుగుపరచాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. కాబట్టి స్టార్‌లింక్ మన దేశంలో ప్రవేశిస్తే దాని లక్ష్యాన్ని చేరుకుంటుంది. ప్రభుత్వ కోరిక కూడా నెరవేరుతుంది. అయితే ఇందుకు ప్రధాన అడ్డంకిగా ఉన్నది స్టార్‌లింక్ ధర. ఇప్పటికే సేవలు అందిస్తున్న సంస్థలతో పోలిస్తే ఇది చాలా ఖరీదైనది. కాబట్టి దాని కొనుగోలుదారుల సంఖ్య తక్కువగానే ఉండవచ్చు. అయితే కొండ ప్రాంతాలు, మారుమూల గ్రామాలు, దీవులు, ఇంటర్నెట్ సదుపాయం లేని ప్రాంతాలలో స్టార్‌లింక్‌కు ప్రత్యామ్నాయం లేకపోవచ్చు. దేశంలో స్టార్‌లింక్ కార్యకలాపాలు ప్రారంభం కావడానికి ప్రభుత్వం ఇంకా అనుమతించలేదు.

అడ్డంకులు ఉన్నప్పటికీ...

ఇక మస్క్ యాజమాన్యంలోని మైక్రోబ్లాగింగ్ వేదిక ఎక్స్ మన దేశంలో కొన్ని చట్టపరమైన సమస్యలు ఎదుర్కొంటోంది. ఐటీ చట్టాన్ని సవాలు చేస్తూ కేంద్రంపై న్యాయ పోరాటం కూడా చేస్తోంది. అయితే ఎన్ని అవరోధాలు ఎదురవుతున్నప్పటికీ ఆవిష్కరణలు, సుస్థిర అభివృద్ధికి దేశాన్ని కేంద్రంగా మార్చాలన్న మోడీ ప్రభుత్వ ఆకాంక్షలను మస్క్ సంస్థలు నెరవేర్చే అవకాశం ఉంది. ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, ఉపగ్రహ ఇంటర్నెట్ సేవలు, అంతరిక్ష అన్వేషణలు వంటి రంగాలలో పెట్టుబడులు వస్తే క్లీన్ ఎనర్జీ, డిజిటల్ మౌలిక సదుపాయాలు, సాంకేతిక పురోభివృద్ధి కోసం భారత్ తీసుకుంటున్న చర్యలకు ఊతం లభిస్తుంది. మస్క్ గత సంవత్సరమే మన దేశంలో పర్యటించాల్సి ఉంది. అయితే టెస్లాకు సంబంధించిన పనుల కారణంగా అది వాయిదా పడింది. ఏదేమైనా భారత్‌లో మస్క్ పర్యటనలు ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడ్డాయి. మూడోసారైనా అది కార్యరూపం దాలుస్తుందో లేదో వేచి చూడాల్సి ఉంది.

బిజెపి-జెడి(యు)లది అవకాశవాదం : ఖర్గే

పాట్నా : బీహార్‌లోని బిజెపి-జెడి(యు)క్కి సంకీర్ణ ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అదో అవకాశవాద కూటమి అని పేర్కొన్నారు. నీతీశ్ కుమార్ కుర్చీ కోసం పార్టీలు మారుతుంటారని ఆరోపించారు. బిహార్‌లోని బక్సర్‌లోని దళ్‌సాగర్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' రాలీలో ఖర్గే ప్రసంగించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్‌డిఎ సర్కారును అధికారం నుంచి తప్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. "బిహార్‌లో నీతీశ్ పార్టీ, బిజెపిది అవకాశవాద పొత్తు. రాష్ట్ర ప్రజలకు ఇది మేలు చేకూర్చదు. ముఖ్యమంత్రి పదవి కోసం నీతీశ్ కుమార్ పార్టీలు మారుతుంటారు. మరోవైపు.. ప్రధాని మోడీ అబద్ధాల ఫ్యాక్టరీ నడుపుతున్నారు. బిహార్‌కు ఇస్తామన్న రూ.1.25 లక్షల కోట్ల ప్యాకేజీ హామీ ఏమైంది? ఈ విషయంపై ముఖ్యమంత్రిని రాష్ట్ర ప్రజలు నిలదీయాలి" అని ఖర్గే వ్యాఖ్యానించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మహా కూటమికి విజ్ఞప్తి చేశారు. అలాగే, నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఇడి ఛార్జిషీటు నమోదు చేయడాన్ని ఖర్గే ఖండించారు. కాంగ్రెస్‌ను లక్ష్యంగా చేసుకునేందుకే ఇలా చేశారని ఆరోపించారు. తమ నేతలు భయపడరని.. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు దేశం కోసం ప్రాణాలర్పించారని గుర్తుచేశారు. పేదలు, మహిళలు, బలహీనవర్గాలకు బిజెపి, ఆర్ఎస్ఎస్‌ల వ్యతిరేకమని విమర్శించారు. కులమతాల ఆధారంగా సమాజాన్ని విభజించాలని చూస్తాయని అన్నారు.

అభిశంసించండి...సాగనంపండి

- ట్రంప్‌నకు వ్యతిరేకంగా అమెరికావ్యాప్తంగా నిరసనలు
- ప్రభుత్వ విధానాలపై ప్రజానీకం ఆగ్రహం

వాషింగ్టన్‌లో ట్రంప్‌నకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న ప్రజలు

న్యూయార్క్ : అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు వ్యతిరేకంగా ఆ దేశ ప్రజలు పెద్ద ఎత్తున గళం విప్పుతున్నారు. దేశవ్యాప్తంగా అనేక నగరాలలో భారీ నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయి. ట్రంప్‌ను అభిశంసించాలని, సాగనంపాలని నినాదాలు చేస్తున్నారు. ట్రంప్ ప్రభుత్వం దేశ ప్రజాస్వామ్య ఆదర్శాలకు ముప్పుగా పరిణమించిందని ప్రజలు మండిపడుతున్నారు. 250 సంవత్సరాల క్రితం 1775 ఏప్రిల్ 19న ప్రారంభమైన రివల్యూషనరీ వార్‌ను గుర్తుకు తెచ్చుకుంటూ శనివారం మాసాచూసెట్స్‌లో భారీ ప్రదర్శన నిర్వహించారు. మాన్‌హట్టన్‌లో కవాతు జరిపారు. శ్వేతసౌధం ముందు ర్యాలీ తీశారు. ఇవన్నీ ట్రంప్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా శనివారం చేపట్టిన కార్యక్రమాలే. ట్రంప్ ప్రభుత్వ తీసుకొచ్చిన అనేక వివాదాస్పద పథకాలను వారంతా నిరసించారు. దేశ బహిష్కరణలను తప్పుపట్టారు. గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమానికి ట్రంప్ మద్దతు ఇవ్వడాన్ని వ్యతిరేకించారు. అనేక ప్రభుత్వ విభాగాలను మూసివేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

న్యూయార్క్, వాషింగ్టన్ డీసీ, శాన్‌ఫ్రాన్సిస్కో, బోస్టన్ సహా పలు నగరాలలో ప్రజలు రోడ్ల పైకి వచ్చి ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టెక్సాస్ వంటి రాష్ట్రాలలో కూడా నిరసనలు కొనసాగాయి. ట్రంప్‌ను, ఆయన విధానాలను తూర్పారపడుతూ ప్రదర్శకులు ప్లకార్డులు ధరించారు. పాలస్తీనా ప్రజలకు, క్వీర్ కమ్యూనిటీకి సంఘీభావం తెలిపారు. న్యూయార్క్‌లో పబ్లిక్ లైబ్రరీ మీదుగా సాగిన ర్యాలీ సెంట్రల్ పార్క్, ట్రంప్ టవర్ వద్దకు చేరుకుంది. 'అమెరికాలో రాజులు లేరు', 'భయం వద్దు. వలసదారులను ఇక్కడికి ఆహ్వానిస్తున్నాం' అంటూ ప్రజలు నినదించారు. హిట్లర్, ఇతర ఫాసిస్టుల కంటే ట్రంప్ తెలివిమాలినవాడని ఓ ప్రదర్శకుడు ధ్వజమెత్తాడు. టెక్సాస్ రాష్ట్రంలోని గాల్వెస్టన్ నగరంలో కూడా ప్రదర్శన జరిగింది. వయోవృద్ధులు సైతం ఉత్సాహంగా కదలి వచ్చారు. 'ఇది నా నాలుగో నిరసన. వచ్చే ఎన్నికల వరకూ వేచి చూస్తాను. ఇప్పుడు చేసేదేమీ లేదు. ఇప్పటికే చాలా నష్టపోయాం' అని 63 సంవత్సరాల రచయిత పాస్టీ ఒలివర్ ఆవేదన వ్యక్తపరిచారు.

శాన్‌ఫ్రాన్సిస్కోలో ప్రదర్శకులు 'అభిశంసించండి... తొలగించండి' అంటూ ఓ బీచ్‌లో ఇసుకలో రాసి తమ నిరసన తెలిపారు. కొందరు తమ బాధను వ్యక్తపరుస్తూ అమెరికా జాతీయ పతాకాన్ని పైకి కిందికి ఊపారు. ట్రంప్ పట్ల తమ వ్యతిరేకతను తెలియజేస్తూ అమెరికాలోని అనేక ప్రాంతాలలో అన్ని వయసుల వారు, వివిధ సామాజిక నేపథ్యాలు ఉన్న వారు ప్రదర్శనల్లో భాగస్వాములయ్యారు. ట్రంప్ ప్రభుత్వం విద్యా స్వేచ్ఛను హరిస్తోందని, ఆ వ్యవస్థను తన గుప్పిట్లో పెట్టుకోవాలని చూస్తోందని విద్యార్థులు ధ్వజమెత్తారు. 'సిగ్గు...సిగ్గు' అంటూ నినాదాలు చేశారు.

'50501' పేరుతో ఏర్పడిన ఒక గ్రూపు ఆధ్వర్యంలో జరిగిన నిరసన ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. 50 రాష్ట్రాలు...50 నిరసనలు...ఒకే ఉద్యమం ఈ గ్రూపు లక్ష్యం. దేశంలోని వివిధ ప్రాంతాలలో 400 ప్రదర్శనలు నిర్వహించాలని అనుకుంటున్నామని ఆ గ్రూపు నిర్వాహకులు తెలిపారు. అమెరికాలో ట్రంప్, ఆయన ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రదర్శనలు జరగడం ఇది రెండోసారి. ఈ నెల ఐదవ తేదీన కూడా ఇలాంటి ప్రదర్శనలే జరిగాయి. మొత్తంమీద దేశంలో 700 చోట్ల ప్రదర్శనలు జరిగాయని తెలుస్తోంది. వాషింగ్టన్ డీసీ నుండి శాన్‌ఫ్రాన్సిస్కో వరకూ నిరసనలతో మార్మోగాయి. పౌర హక్కులను ప్రభుత్వం ఉల్లంఘిస్తోందని, అతిగా వ్యవహరిస్తోందని, నిరంకుశ ధోరణులు ప్రబలిపోయాయని ప్రజలు దుమ్మెత్తి పోశారు. జాక్సన్‌విల్లే, ఫ్లోరిడా నుండి అంచోరాగ్, అలాస్కా వరకూ ఎక్కడ చూసినా నిరసన ధ్వనులే. 2017 తర్వాత ట్రంప్‌ను వ్యతిరేకిస్తూ జరిగిన అతి పెద్ద ఆందోళన కార్యక్రమం ఇదేనని చెబుతున్నారు. బిస్బీ, అరిజోనా వంటి చిన్న పట్టణాలలోనూ ప్రజలు తరలివచ్చి ప్రదర్శనల్లో భాగస్వాములయ్యారు. వాషింగ్టన్ డీసీలో ప్రదర్శకులు శ్వేతసౌధం ఎదుట గుమిగూడారు. ఆ తర్వాత హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం వైపు కదిలారు. కోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ మేరీల్యాండ్‌కు చెందిన ఓ వ్యక్తిని ఎల్ సాల్వెడార్‌కు పంపడాన్ని వారు తప్పుపట్టారు.

నగదు ఉన్న మాట నిజమే

- జస్టిస్ వర్మ కేసులో అధికారులు ధ్రువీకరణ

న్యూఢిల్లీ : ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో మార్చి 14న జరిగిన అగ్ని ప్రమాదానికి సంబంధించి ఢిల్లీ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది జరుపుతున్న విచారణ తీరుపై ఉన్నత స్థాయి కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. సంఘటనా స్థలం నుండి కాలిపోయిన నగదును స్వాధీనం చేసుకోకపోవడం పైన, చిత్రీకరించిన వీడియో క్లిప్‌ను తొలగించడం పైన విచారణ కమిటీ ఇప్పటికే ప్రశ్నలు సంధించింది.అగ్ని ప్రమాదం జరిగిన గదిలో నగదు లభించిందని ఢిల్లీ పోలీస్ కమిషనర్ సంజయ్ అరోరా, డీసీపీ దేవేష్ మహాలా, ఢిల్లీ ఫైర్ సర్వీసులఅధిపతి అతుల్ గార్గ్ త్రిసభ్య విచారణ కమిటీ ఎదుట ధ్రువీకరించారు. అయితే చట్టపరమైన అవరోధాల కారణంగా నగదును స్వాధీనం చేసుకోలేదని తెలిపారు. భారత ప్రధాన న్యాయమూర్తి ముందస్తు అనుమతి లేనిదే హైకోర్టు, సుప్రీంకోర్టు జడ్జిలను విచారించలేమని చెప్పారు. అగ్ని ప్రమాదానికి సంబంధించిన సమాచారాన్ని ఉన్నతాధికారులకు చేరవేయడంలో పోలీసులు నిబంధనలు పాటించడం జరిగిందని వారు తెలిపారు. నగదు తగలబడుతున్న దృశ్యాలకు సంబంధించిన వీడియో క్లిప్పును సీనియర్ అధికారుల ఆదేశాల మేరకు ఫోన్ల నుండి తొలగించడం జరిగిందని చెప్పారు. వీడియో క్లిప్పును దుర్వినియోగం చేసే లేదా లీక్ చేసే అవకాశం ఉన్నందున దానిని ఫోన్ల నుండి తొలగించామని వారు వివరించారు. కాగా తన నివాసంలో నగదు లేదని ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఇచ్చిన లిఖితపూర్వక స్టేట్‌మెంటులో జస్టిస్ వర్మతెలిపిన విషయం విదితమే

జమ్మూ కాశ్మీర్‌లో భారీ వర్షాలు

- ఐదుగురు మృతి



కొండ చరియలు విరిగిపడి కూరుకుపోయిన వాహనాలు

శ్రీనగర్ : జమ్మూకాశ్మీర్‌లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. రెండు రోజులుగా ఆగకుండా కురుస్తున్న కుండపోత వానల కారణంగా భారీగా కొండచరియలు విరిగిపడుతున్నాయి. నదులు పొంగిపోర్లుతున్నాయి. వర్షాల కారణంగా ఐదుగురు మరణించారని అధికారులు అనుమానిస్తున్నారు. రాంబన్ జిల్లాలో దాదాపు 40 ఇళ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. వందలాది మంది వరదల్లో చిక్కుకునిపోయారు. చాలా చోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని అధికారులు పేర్కొన్నారు. కొండ చరియలు విరిగి పడడంతో ప్రధాన మార్గాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. శిథిలాల కింద వాహనాలు చిక్కుకుపోయినట్లు చెబుతున్నారు. పశ్చిమాసియాలోని ప్రత్యేకమైన వాతవరణ పరిస్థితుల వల్లే జమ్మూకాశ్మీర్‌లో భారీ వర్షాలు, తుఫాను సంభవించిందని వాతావరణ శాఖ తెలిపింది. ఐదేళ్లలో ఇంత భారీ స్థాయిలో వర్షాలు, బలమైన గాలులు వీయడం ఇదే మొదటిసారని పేర్కొంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా వరదలు చీనాబ్ వంతెన సమీపంలోని ధరంకుండ్ గ్రామాన్ని ముంచెత్తాయని అధికారులు పేర్కొన్నారు. ఇళ్లు వాహనాలు కొట్టుకుపోయాయని.. ఇళ్లలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి సహాయ బృందాలు శ్రమిస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందిస్తూ..ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు. రాంబన్‌లో కొండ చరియలు విరిగిపడడం వల్ల తీవ్ర ఆస్తి నష్టం సంభవించిందన్నారు. విపత్తు ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

వైకోమ్ సత్యాగ్రహ శతాబ్ది ఉత్సవాల్లో మాట్లాడుతున్న ఎంఎ బేబి

'వైకోమ్' శతాబ్ది ఉత్సవాల్లో ఎంఎ బేబి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేరళలో కొట్టాయం జిల్లాలోని వైకోమ్‌లో ఆదివారం జరిగిన వైకోమ్ సత్యాగ్రహ శతాబ్ది ఉత్సవాలకు సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబి హాజరయ్యారు. ఎఐపిఎస్ఓ కేరళ చాప్టర్ రాష్ట్ర సమావేశాన్ని ప్రారంభించారు. కాగా, తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్‌తో ఆదివారం ఎంఎ బేబి భేటీ అయ్యారు. తమిళనాడులో ప్రజాస్వామ్య, లౌకిక, ప్రగతిశీల శక్తుల నాయకత్వంలో ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావాలని ఎంఎ బేబీ అన్నారు. ఆదివారం చెన్నైలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్‌తోఎంఎ బేబి భేటీ అయ్యారు. మదురైలో ఇటీవల జరిగిన సిపిఎం అఖిల భారత మహాసభ జయప్రదానికి సహకరించిన స్టాలిన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గవర్నర్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై అభినందనలు తెలిపారు. భేటీ అనంతరం బేబీ విలేకరులతో మాట్లాడుతూ తమిళనాడులో లౌకిక శక్తులు కలిసి పనిచేయగల రాజకీయ ఏర్పాటును బలంగా నిర్మించడంలో స్టాలిన్, డిఎంకె అపారమైన కృషి చేసినందుకు మేము వారిని అభినందించామని తెలిపారు. దీని ఫలితంగా, మతతత్వ శక్తులు తమిళనాడులో గణనీయమైన పురోగతి సాధించలేకపోతున్నాయని ఆయన అన్నారు. కాగా, ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఎక్స్‌లో స్పందిస్తూ 'సిపిఎంతో మా బంధం దృఢంగా ఉంటుంది, మా పొత్తు మరింత బలపడుతుంది" అని తెలిపారు. ఈ సమావేశంలో ఎంఎ బేబి వెంట సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు కె. బాలకృష్ణన్, యు. వాసుకి, సిపిఎం తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి పి. షణ్ముగం ఉన్నారు. ఆదివారం ఉదయం ముందుగా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తరువాత తొలిసారిగా చెన్నైకి వెళ్లిన ఎంఎ బేబికి ఘన స్వాగతం లభించింది.

ఉపముఖ్యమంత్రి ఇలాకాలో సాంఘిక బహిష్కరణ

(మొదటిపేజీ తరువాయి)

చెందిన బుర్ర రాంబాబు, మెడిది రాజారావు తన వద్ద ఎవరూ చేపలు కొనవద్దని చెప్పినట్లు గ్రామస్తులు తెలిపారని ఆర్‌డిఒ దృష్టికి తీసుకెళ్లారు. కలగపూడి ఆమోస్ మాట్లాడుతూ బుర్రా నాని, బుర్రా మణికి చెందిన హోటళ్లకు టిఫిన్ కోసం వెళ్లగా విక్రయించబోమని బదులిచ్చారని వాపోయారు. ఆలపాటి చంద్రరావు మాట్లాడుతూ టీ తాగేందుకు మలిరెడ్డి రాంబాబు దుకాణం వద్దకు వెళ్లగా దళితులకు టీ విక్రయించవద్దని వారి పెద్దలు చెప్పినట్టు టీ కొట్టు యజమాని తెలిపారని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. కాల్దారి శ్రీను మాట్లాడుతూ చల్లా వెంకటరమణ పాల కేంద్రం వద్దకు పాల కోసం వెళ్లగా పాలు విక్రయించబోమని తెగేసి చెప్పారని తెలిపారు. దళితులు చెప్పిన వివరాలను ఆర్‌డిఒ నమోదు చేసుకున్నారు. పెత్తందార్లతోనూ, దళితులతోనూ ఆయన చర్చలు జరిపారు. సాంఘిక బహిష్కరణ చట్టవిరుద్ధమని, ఎవరైనా దళితుల పట్ల వివక్ష చూపితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో సామరస్య వాతావరణం ఉండాలన్నారు. అనంతరం ఆయన సురేష్ కుటుంబాన్ని పరామర్శించారు.

కఠిన చర్యలు తీసుకోవాలి : కెవిపిఎస్

సాంఘిక బహిష్కరణ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.సురేష్‌కుమార్, కె.సింహాచలం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.

VISTAAR FINANCE
www.vistaarfinance.com
[illegible]
తేది: 17.04.2025

యూనియన్ బ్యాంక్
UMFB గుడివాడ బ్రాంచి (01461)
10/52-1, [illegible]
గుడివాడ-521301.
స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
Schedule-6 (Rule 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)
[illegible]
తేది: 15-04-2025
ప్రదేశం: గుడివాడ

మీకోసం

అప్పడాలు వేయించే ముందు కొద్దిసేపు ఎండలో పెడితే నూనె ఎక్కువగా పీల్చకుండా ఉంటాయి.

జీవన సౌరభం

పైవారితో గౌరవంగా సాటివారితో స్నేహంగా మెలగడం కాదు, తనకన్నా తక్కువవారితో మెలిగే తీరే వ్యక్తిత్వానికి అద్దం పడుతుంది.

రేపటి కోసం ...

పొద్దు పొద్దునే
లేచేద్దాం!
పళ్లు శుభ్రంగా
తోమేద్దాం!

చక్కగ స్నానం
చేసేద్దాం!
నున్నగ జుట్టు
దువ్వేద్దాం

మారాం చేయక
తినేద్దాం!
ఆలస్యం కాకుండ
బడికెల్దాం!

పాఠాలన్నీ
వినేద్దాం!

ఆటలన్నీ
ఆడేద్దాం!

తిన్నగ ఇంటికి
వచ్చేద్దాం!
అమ్మకి ముద్దొకటి
ఇచ్చేద్దాం!

ఎప్పటివప్పుడు
చదివేద్దాం!
'రేపటి' కోసం
సిద్ధమవుదాం!

- తిప్పాన హరి రెడ్డి,
విజయవాడ,
94938 32412.



ఖాళీలు పూరించండి

పిల్లలూ, ఇక్కడ ఇచ్చిన బొమ్మల ఎదురుగా ఉన్న ఖాళీల్లో సరైన అక్షరాలు రాస్తే ఆ బొమ్మలను ఇంగ్లీషులో ఏమంటారో వస్తుంది. మీరు అన్ని ఖాళీలు సరిగ్గా పూర్తి చేస్తే బొమ్మపై భాగంలో ఇచ్చిన పదార్థం పేరు కూడా వస్తుంది. ట్రై చేయండి.

నేను గీసిన బొమ్మ

ఆర్.భవిత,
7వ తరగతి,
ఇఎంఆర్ఎస్, తిమ్మాపురం, డోర్నాల,
ప్రకాశం జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఇష్టముంటే చాలు, ఈజీగా నేర్చుకోవొచ్చు!

ఇంగ్లీష్ అంటే ఇప్పటికీ చాలా మందికి మింగుడుపడని సబ్జెక్టు. ముఖ్యంగా తెలుగు మీడియంలో చదువుకున్న పిల్లలకు అదో జటిల పదార్థం. అయితే అనంతపురం జిల్లాలోని సింగంపల్లి అనే పల్లెలో తెలుగు మీడియం చదువుకున్న అనిత మాత్రం 'గట్టిగా అనుకోండి చాలు.. ఇంగ్లీష్ వస్తుంది' అంటున్నారు. రోజువారి జీవితంలో జరిగే విశేషాలను 'స్మార్ట్ ఇంగ్లీష్ ట్యుటోరియల్స్' పేరుతో యూట్యూబ్ షార్ట్స్, రీల్స్‌లో సరళంగా ఆమె బోధిస్తున్నారు. పదిమందికీ స్ఫూర్తిగా నిలుస్తున్న ఈ ఇంగ్లీష్ టీచర్ అనిత ఇద్దరు బిడ్డల తల్లి. ఆమె విద్యాభ్యాసమంతా తెలుగు మీడియంలోనే జరిగింది. అయినా ఇంగ్లీషుపై పట్టు సాధించారు. ఒకప్పుడు తనని చూసి నవ్వుకున్న వాళ్లే ఇప్పుడు తను చేస్తున్న కృషిని అభినందిస్తున్నారు. సినిమా యాక్టర్ సునీల్ అనిత స్పోకెన్ ఇంగ్లీష్ వీడియోలను మెచ్చుకుంటూ గతంలో ఓ వీడియో కూడా చేశారు. అనిత చేసిన వీడియోలు వందలోపే ఉంటాయి. కానీ లక్షల్లో వీక్షకులు ఉన్నారు. ఆమె సాధించిన ఈ విజయం వెనుక ఎంతో కృషి దాగుంది.

అనిత స్వగ్రామం ఆత్మకూరు మండలం సింగంపల్లి గ్రామం. తల్లి మణి, తండ్రి శ్రీనివాసులు, సోదరి ఉన్నారు. పీజీ వరకు చదివారు. తెలుగు మీడియంలో చదివిన అనిత ఇంగ్లీషులో పట్టు సాధించాలని ఎందుకు అనుకున్నారో ఆమె స్వయంగా చెప్పారు.

'గూగుల్, యూట్యూబ్, ఇన్స్టా, ఫేస్బుక్.. ఇలా ఎక్కడైనా ఇంగ్లీషే. ఈ భాష నేర్చుకోలేకపోతే భవిష్యత్‌లో ముందుకెళ్లలేం అనిపించేది. అయితే ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న అమ్మాయిగా ఇంగ్లీష్ అంటే మొదటి నుంచీ చాలా భయం. టెన్సెస్ బట్టీపట్టి నేర్చుకుని, ఎంత ప్రయత్నించినా ఈ భాష రాదని ఒక నిర్ణయానికి కూడా వచ్చేశాను. పెళ్లి, పిల్లలతో ఖాళీగా ఉన్న నేను ఒకరోజు మా అబ్బాయి స్కూలుకి వెళ్లా. అక్కడి టీచర్లతో పేరెంట్స్ అంతా ఇంగ్లీషులోనే మాట్లాడుతున్నారు. వాళ్లని చూస్తే ఇంగ్లీష్ వచ్చిన వాళ్లదే పైచేయి అనిపించింది. చాలా నామోషీగా అనిపించింది. అసలు నాకెందుకు ఇంగ్లీషు రాదు? ఇంగ్లీషు అంత కష్టమా? అనే ఆలోచనలు ఆ రోజంతా వేధించాయి. నా భర్త గంగాధర్ నన్ను ఎంతో ప్రోత్సహించారు. 'నీకు చదువు విలువ తెలుసు నువ్వు ఏదైనా నేర్చుకోగలవు అంటూ నాకు మద్దతుగా నిలబడ్డారు. అలా 2016లో ఇంగ్లీష్ నేర్చుకోవడానికి ముందడుగేశాను.

ఇంగ్లీష్ నేర్చుకోవాలనే ఎమోషన్ ఎవరికైనా ఉంటుంది. అయితే ఎలా నేర్చుకోవాలి? నాకైతే మొదట్లో నేర్చుకోవటమే కష్టం అనిపించింది. అయినా వెనక్కి తగ్గలేదు. పుస్తకాలు చదివా. రోజువారి పనుల్ని, మన కళ్లముందు కనిపించేవన్నీ వాక్యాలుగా రాసుకున్నా. ఇంగ్లీషులో



మాట్లాడుతుంటే నా చుట్టూ ఉండేవాళ్లు 'రాకున్నా బడాయిగా ఇంగ్లీష్ మాట్లాడుతోందంటూ కామెంట్స్ చేశారు. నేనేమీ పట్టించుకోలేదు. ప్రతిరోజూ నోట్స్ ప్రిపేర్ చేసుకునేదాన్ని. సందేహాలొస్తే గూగులమ్మను అడిగేదాన్ని. అమెరికాలో ఉండే బంధువులతో ఇంగ్లీషులో మాట్లాడేదాన్ని, యూట్యూబ్లో ట్యుటోరియల్స్ ఫాలో అయ్యేదాన్ని. గృహిణిగా అన్ని పనులు చేసుకుని, ఇద్దరు పిల్లల ఆలనా పాలనా చూసుకుంటూనే రోజుకు రెండు గంటలు సాధన చేసేదాన్ని."

ఎవరైనా నేర్చుకోవచ్చు

పెళ్లయ్యాకే డిగ్రీతో పాటు ఎంఎ ఇంగ్లీష్, ఎమ్మెస్సీ బయో కెమిస్ట్ చదివాను. ఇంగ్లీషుపై పట్టు సాధించాను. లాక్‌డౌన్ సమయంలో ఆన్లైన్లో రోజుకి ఆరు గంటల పాటు ఇంగ్లీషు బోధించా. నా దగ్గర నేర్చుకున్న వాళ్ళు నాకంటే పెద్దవాళ్లు. ఏదో ఒక స్పోకెన్ ఇంగ్లీషుకెళ్లి ఇక భాష రాదని నిర్ణయించుకున్న వాళ్ళే. అలాంటి వాళ్లు నా క్లాస్‌లు విని ఎంతో నేర్చుకున్నారు. ఎవరైనా, ఎప్పుడైనా భాష నేర్చుకోవచ్చు. 'బెటర్ లేట్‌దాన్ నెవర్' అంటుంటా. నేర్చుకోవాలనే తపన, అవసరం, ఆసక్తి ఉండాలంతే. 'నాకేమీ వనరుల్లేవు' అని ఎప్పుడూ నిరుత్సాహపడద్దు. ఒక్క స్మార్ట్ ఫోను ఉంటే చాలు. ఇంగ్లీష్ నేర్చుకోవడం ఒన్డే మ్యాచ్ కాదు. ఇదో నిరంతర సాధన.

ప్రస్తుత పరిస్థితుల్లో సోషల్ మీడియా ప్రభావం చాలా ఉంది. అయితే ఇక్కడ ఎంటర్ టైన్‌మెంట్‌కి అధిక ప్రాధాన్యత ఇస్తారు. అయినా నా స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసుల కోసం 'స్మార్ట్ ఇంగ్లీష్ ట్యుటోరియల్స్' పేరుతో ఓ యూట్యూబ్ ఛానెల్ ప్రారంభించా. 'ఇంగ్లీష్ ఎడ్యుకేషన్' చూస్తారో లేదో అనుకున్నా. యూట్యూబ్లో చేసిన పెద్ద వీడియోల కంటే అందరికీ అర్థమయ్యేలా చేసిన కొన్ని షార్ట్స్, రీల్స్ బాగా పాపులరయ్యాయి. ఇది ఊహించలేదు.

అదే నా కల!

ఒకప్పుడు వెటకారంగా 'బట్లర్ ఇంగ్లీష్' అని వెక్కిరించినోళ్లు ఇపుడు నాతో మాట్లాడటానికి జంకుతున్నారు. ఇంగ్లీషు నేర్చుకుంటే ఎన్నో ఉపాధి అవకాశాలు వస్తాయి. నేను సాఫ్ట్‌వేర్ కోర్సులు కూడా చేశాను. యూట్యూబ్లో నా వీడియోలు వంద కూడా ఉండవు. కొన్ని వీడియోలను లక్షల మంది చూశారు. ఇద్దరు పిల్లల తల్లి అయిన నేను ఇంగ్లీష్ నేర్చుకోవటానికి పడిన కష్టాలు ఇతరులు పడకూడదనుకున్నా. నేర్చుకున్న టెక్నిక్స్, టీచింగ్ మెథడ్స్ చెప్పాలనే సదుద్దేశంతో వీడియోలు చేస్తున్నాను. నేను సాధించిన ఈ చిన్న విజయం. కొందరికైనా స్ఫూర్తిగా మిగిలితే చాలు. నాలాంటి ఎంతోమంది, ఇంగ్లీషంటే భయపడేవారందరూ ఇంగ్లీష్ మాట్లాడేలా చేయాలన్నదే నా కల'.

– వి.రవిచంద్ర, అనంతపురం,
94900 99611.

ఆత్మ విశ్వాసం తోడైంది

"మాట్లాడటం, రాయటం, చదవటమే నా ప్రపంచం. నాలోని మొండితనమే భాష నేర్చుకోవటానికి కారణమైంది. బయటివాళ్లు ఏమనుకుంటారోననే భయంతో ఇంట్లో మా పిల్లలతోనే ఇంగ్లీష్ మాట్లాడేదాన్ని 'బాగా మాట్లాడుతున్నావని కొందరంటే.. ఒక ఇంగ్లీష్ ఇనిస్టిట్యూట్‌కి ట్రైనర్గా వెళ్లి అక్కడ డెమో ఇచ్చా. అక్కడ గృహిణులు, ఉద్యోగులు, బిటెక్ చదివిన వాళ్లు ఉన్నారు. సొంతంగా చేసుకున్న మెటీరియల్‌తో పాటు బోధనా తీరు అక్కడి మేనేజ్‌మెంట్‌కి నచ్చింది. ప్రశంసలందుకున్న ఆ రోజు నాలో ఆత్మవిశ్వాసం పెరిగింది. అలా మూడేళ్లు అక్కడ ఉద్యోగం చేశాను.

సినీరంగానికి ప్రోత్సాహం ఏదీ?

ఉమ్మడి రాష్ట్రంలో తెలుగు సినిమా వర్ధిల్లిందనే చెప్పాలి. అప్పట్లో ఏమీ సమస్యలు లేవని కాదు. సినిమా పరిశ్రమ హైదరాబాద్‌లో ఉండటంతో కొన్ని ప్రోత్సాహకాలు అందాయి. స్టూడియోలు ఉండటంతో నిర్మాణం, ప్రొడక్షన్, గ్రాఫిక్స్, నిపుణులు అంతా ఒకేచోట దొరికేవారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కొత్త సమస్యలు వచ్చాయి. రెండు రాష్ట్రాల్లో వేర్వేరుగా సినిమాల చిత్రీకరణలు జరుగుతున్నాయి. ఈక్రమంలో స్టూడియోల వద్ద నుంచి అన్ని విభాగాల్లోనూ వనరుల కొరత, మౌళిక వసతులు వంటి సమస్యలు వేధిస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వ పెద్దలను కలిశారు. ఈ మేరకు అసెంబ్లీలో కూడా ఆంధ్రప్రదేశ్‌లో సినిమా పరిశ్రమ విస్తరణ అంశంపై కూడా చర్చలు సైతం జరిగాయి. 'హైదరాబాద్ నుంచి సినీ పరిశ్రమ ఎపికి తరలిరావాలనీ, స్టూడియోల నిర్మాణం, డబ్బింగ్ థియేటర్ల ఏర్పాటుకు రాయితీతో కూడిన స్థలాలను కేటాయిస్తాం, సినిమాలు నిర్మించే సంస్థలకు రాయితీలు ఇస్తాం' రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్ తాజాగా ఇచ్చిన పిలుపు ఇండస్ట్రీలో చర్చనీయాంశమైంది.

తెరపైకి నంది అవార్డులు

ప్రముఖ రచయిత, సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి వీరేశలింగంపంతులుగారి 177వ జయంతిని పురస్కరించుకొని తెలుగు నాటక రంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో ముగ్గురికి కందుకూరి ప్రతిష్టాత్మక రంగస్థల పురస్కారం, జిల్లాస్థాయిల్లో 107 మంది ప్రతిభగల నాటక రంగ కళాకారులు, సాంకేతిక నిపుణులను కందుకూరి విశిష్ట పురస్కారాలను ప్రధానం చేసిన విషయం తెలిసిందే. కళాకారులతోపాటుగా ఇందులో సినీ రంగ ప్రముఖులు కూడా కొంతమంది ఉన్నారు. రాష్ట్ర సృజనాత్మకత, సాంస్కృతిక శాఖ ద్వారా ఉగాది పురస్కారాల్లో కళారత్న విభాగంలో మొత్తం 86 మంది, ఉగాది అవార్డులకు 116 మందిని ఎంపిక చేసిన విషయం తెలిసిందే. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన పురస్కారాల ప్రధానోత్సవ సభలో మంత్రి కందుల దుర్గేష్ ఈ ఏడాది ఆఖరులోనే నంది అవార్డులను కూడా ప్రకటిస్తామంటూ వెల్లడించారు. ఇప్పటికే తెలంగాణా ప్రభుత్వం చలన చిత్ర పరిశ్రమకు గద్దర్ అవార్డులను ప్రకటించాలని యోచిస్తోంది. గత పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న అవార్డులన్నింటినీ ఇవ్వటానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎంపిక కమిటీకి ఛైర్మన్‌గా సినీనటి జయప్రదను సైతం రాష్ట్రప్రభుత్వం నియమించింది. టిఎఫ్‌సిసి అధ్యక్షులుగా దిల్‌రాజు కూడా ఈ కృషిలో

భాగస్వాములవుతున్నారు. తెలంగాణా ప్రభుత్వ ప్రకటనతో రాష్ట్రప్రభుత్వం కూడా అదే దిశలో ప్రయాణించేలా ప్రయత్నాలు మొదలు పెట్టింది. త్వరలోనే నంది అవార్డులను పునరుద్ధరించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయనేది మంత్రి దుర్గేష్ ప్రకటనతో స్పష్టమైంది. అవార్డులతోపాటుగా సినీ ప్రముఖులు, పరిశ్రమ కార్మికులకు కూడా భూమిని కేటాయించేందుకు కూడా ఆలోచనలో ఉన్నట్లుగా సమాచారం. విశాఖపట్టణం, అమరావతి, ఇతర ప్రాంతాల్లో ఫిల్మ్ స్టూడియోల అభివృద్ధికి భూమిని కేటాయించాలని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కూడా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన విషయం విధితమే.కొత్త పాలసీకి అనుగుణంగా ఎపిలో స్టూడియోలు నిర్మించేవారికి రాష్ట్రప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు ఉంటాయని మంత్రి దుర్గేష్ ప్రకటించటం ఇందులో భాగంగానే కనిపిస్తోంది.

2014 నుంచి 2016 వరకూ అప్పటి రాష్ట్రప్రభుత్వం నంది అవార్డులను ప్రకటించింది. నంది అవార్డుతోపాటు ఎన్టీఆర్ నేషనల్ అవార్డు, రఘుపతి వెంకయ్య, బిఎన్‌రెడ్డి, నాగిరెడ్డి–చక్రపాణి అవార్డులను కూడా ప్రకటించింది. మూడు ఏడాదిలకు కలిపి ఒకేసారి ఈ అవార్డులను ప్రకటించింది.



కింగ్ కోహ్లి అదరహో...

పంజాబ్‌పై ఏడు వికెట్ల తేడాతో బెంగళూరు గెలుపు

ఛండీగడ్: రెండ్రోజుల క్రితం సొంతగడ్డపై పంజాబ్ చేతిలో ఓడిన బెంగళూరు జట్టు ఈసారి పంజాబ్ గడ్డపై అదరగొట్టింది. ఆదివారం పంజాబ్ కింగ్స్‌తో తలపడిన బెంగళూరు జట్టు ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. పంజాబ్ నిర్దేశించిన 158పరుగుల లక్ష్యాన్ని 18.3ఓవర్లలో కేవలం 3వికెట్లు కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. చండీగఢ్‌లోని ముల్లన్‌పూర్ మహారాజా యాదవీంద్ర సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో విరాట్ కోహ్లి (73 నాటౌట్; 54 బంతుల్లో 7 ఫోర్లు, సిక్సర్), దేవదత్ పడిక్కల్ (61; 35బంతుల్లో 5ఫోర్లు, 4సిక్సర్లు) అర్ధశతకాలతో రాణించారు. తొలి ఓవర్‌లోనే బెంగళూరుకు సాల్ట్(1) రూపంలో గట్టి ఎదురు దెబ్బ తగిలినా.. దేవదత్ పడిక్కల్‌తో కలిసి కింగ్ కోహ్లి స్ఫూర్తిదాయక ఇన్నింగ్స్ ఆడాడు. ముఖ్యంగా పడిక్కల్ దూకుడుగా ఆడి పంజాబ్ బౌలర్లపై ఎదురుదాడి చేశాడు. కోహ్లి, పడిక్కల్ కలిసి రెండో వికెట్‌కు కీలకమైన 103 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. పడిక్కల్ ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ రజత్ పాటిదార్ (12) నిరాశపరిచాడు. అయితే, విరాట్ కోహ్లి చివరి వరకు క్రీజులో నిలిచి, బాధ్యతాయుత ఇన్నింగ్స్‌తో జట్టును విజయతీరాలకు చేర్చాడు. పంజాబ్ బౌలర్లలో అర్షదీప్ సింగ్, హర్‌ప్రీత్ బ్రార్, యజ్వేంద్ర చాహల్ తలో వికెట్ పడగొట్టారు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్‌కు అదిరే ఆరంభం లభించింది. ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్యా(22), ప్రభ్‌సిమ్రన్(33) తొలి వికెట్‌కు 42పరుగులు జోడించారు. కెప్టెన్ శ్రేయస్ పటేల్(6) మరోసారి నిరాశపరిచినా.. ఇంగ్లిస్(29), శశాంక్ సింగ్ (31నాటౌట్), జాన్సెన్(25నాటౌట్) పంజాబ్ జట్టు గౌరవప్రద స్కోర్ చేయడానికి దోహదపడ్డారు. బెంగళూరు బౌలర్లు కృనాల్ పాండ్యా, సుయాశ్ శర్మకు రెండేసి వికెట్లు, షెఫర్డ్‌కు ఒక వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ విరాట్ కోహ్లికి దక్కింది.

స్కోర్‌బోర్డు...

పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్: ప్రియాన్ష్ ఆర్యా (సి)టిమ్ డేవిడ్ (బి)కృనాల్ పాండ్యా 22, ప్రభ్‌సిమ్రన్ (సి)టిమ్ డేవిడ్ (బి)కృనాల్ పాండ్యా 33, శ్రేయస్ అయ్యర్ (సి)కృనాల్ పాండ్యా (బి)షెఫర్డ్ 6, ఇంగ్లిస్ (బి)సుయాశ్ శర్మ 29, నేహల్ వధేరా (రనౌట్) టిమ్ డేవిడ్/జితేశ్ శర్మ 5, శశాంక్ సింగ్ (నాటౌట్) 31, స్టొయినీస్ (బి)సుయాశ్ శర్మ 1, జాన్సెన్ (నాటౌట్) 25, అదనం 5. (20ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 157పరుగులు.

వికెట్ల పతనం: 1/42, 2/62, 3/68, 4/76, 5/112, 6/114

బౌలింగ్: భువనేశ్వర్ 4–0–26–0, యశ్ దయాల్ 2–0–22–0, హేజిల్‌వుడ్ 4–0–39–0, కృనాల్ పాండ్యా 4–0–25–2, షెఫర్డ్ 2–0–18–1, సుయాశ్ శర్మ 4–0–26–2.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇన్నింగ్స్: సాల్ట్ (సి)ఇంగ్లిస్ (బి)అర్షదీప్ సింగ్ 1, విరాట్ కోహ్లి (నాటౌట్) 73, పడిక్కల్ (సి)నేహల్ వధేరా (బి)హర్‌ప్రీత్ బ్రార్ 61, రజత్ పటీధర్ (సి)జాన్సెన్ (బి)చాహల్ 12, జితేశ్ శర్మ (నాటౌట్) 11, అదనం 1. (18.5ఓవర్లలో 3వికెట్ల నష్టానికి) 159పరుగులు.

వికెట్ల పతనం: 1/6, 2/100, 3/143

బౌలింగ్: అర్షదీప్ సింగ్ 3–0–26–1, బార్ట్‌లెట్ 3–0–28–0, హర్‌ప్రీత్ బ్రార్ 4–0–27–1, జాన్సెన్ 3–0–20–0, చాహల్ 4–0–36–1, స్టొయినీస్ 1–0–13–0, వాధేరా 0.5–0–9–0.

పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.
గుజరాత్	7	5	2	10	+0.98
ఢిల్లీ	7	5	2	10	+0.58
బెంగళూరు	8	5	3	10	+0.47
పంజాబ్	8	5	3	10	+0.17
లక్నో	8	5	3	8	+0.08
ముంబయి	8	4	4	8	+0.48
కోల్‌కతా	7	3	4	6	+0.54
రాజస్తాన్	8	2	6	4	-0.63
సన్‌రైజర్స్	7	2	5	4	-1.21
చెన్నై	8	2	6	4	-1.39

ఆ:ఆడినవి; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర.:నెట్ రన్‌రేట్

ఐపిఎల్‌లో నేడు

కోల్‌కతా నైట్‌రైడర్స్ X గుజరాత్ టైటాన్స్
వేదిక: కోల్‌కతా; రాత్రి 7.30గం॥లకు

అటు రోహిత్.. ఇటు సూర్యకుమార్...

- చెన్నైపై ముంబయి ఘన విజయం

ముంబయి: వాంఖడే స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన లీగ్ మ్యాచ్‌లో ముంబయి బ్యాటర్లు రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడారు. రోహిత్(76నాటౌట్; 45బంతుల్లో 4ఫోర్లు, 6సిక్సర్లు), సూర్యకుమార్(68నాటౌట్; 30బంతుల్లో 6ఫోర్లు, 5సిక్సర్లు) రాణించారు. దీంతో చెన్నై నిర్దేశించిన 177పరుగుల లక్ష్యాన్ని ముంబయి జట్టు 15.4ఓవర్లలో కేవలం ఒక వికెట్ కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. ఓపెనర్ రికెల్టన్ 24పరుగులు చేసి జడేజా బౌలింగ్‌లో ఔటయ్యాడు. అంతకుముందు తొలిగా బ్యాటింగ్‌కు దిగిన చెన్నై సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 176 పరుగులు చేసింది. రవీంద్ర జడేజా(53 నాటౌట్), శివమ్ దూబే(50) అర్ధసెంచరీలతో రాణించగా, యువ ఆటగాడు ఆయుష్ మాత్రే(32; 15బంతుల్లో 4ఫోర్లు, 2సిక్సర్లు) ఆకట్టుకున్నాడు. ఓపెనర్‌గా బరిలో దిగిన తెలుగు ఆటగాడు షేక్ రషీద్ 20 బంతుల్లో ఒక ఫోర్ సహా 19 పరుగులు చేసి సాంట్నర్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. ముంబయి ఇండియన్స్ బౌలర్లలో బుమ్రాకు రెండు, దీపక్ చాహర్, అశ్వనీకుమార్, సాంట్నర్‌కు ఒక్కో వికెట్ తీశారు.

అర్జున్‌కు రజతం

- ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్ షూటింగ్



లిమా(పెరూ): ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్ షూటింగ్ పోటీల్లో భారత షూటర్లు సత్తా చాటుతున్నారు. ఆదివారం జరిగిన 10మీ. ఎయిర్ రైఫిల్ విభాగంలో అర్జున్ బబుత 0.1పాయింట్ల వ్యత్యాసంతో తృటిలో స్వర్ణ పతకాన్ని చేజార్చుకున్నాడు. హోరాహోరీగా సాగిన ఫైనల్లో బబుత 252.3పాయింట్లతో రెండో స్థానంలో నిలువగా.. చైనాకు చెందిన షెంగ్ లిహావో 252.4పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి స్వర్ణ పతకం కైవసం చేసుకున్నాడు. ఇక హంగేరీ షూటర్ ఇస్టావాన్ పెనీ (229.8పాయింట్లు) కాంస్య పతకం దక్కింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68